కరీంనగర్ ప్రభాత వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 31, మార్చి 2025 | 16 పేజీలు

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి



మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

16లో..



# మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ..

## లొంగిపోయిన మరో 50మంది నక్సల్స్.. 14మందిపై 68లక్షల రివార్డు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో అపరేషన్ కగార్‌లో భాగంగా గత సంవత్సరనర కాలంగా చత్తీస్‌ఘడ్, బీజాపూర్, నారయణపూర్, బస్తర్, కాంకేర్, గంగులూర్ దండకారణ్య ప్రాంతాలలో వేలాది మంది పోలీస్ భద్రత బలగాలతో దండకారణ్యాన్ని జల్లెడ పడుతుండడంతో, కంటి మీద కునుకులేకుండా పోయిన మావోయిస్టు దళాలకు పోలీసులు కంటిలో నలుసులాగా మారడంతో, ఇప్పటికే జరిగిన అనేక ఎన్‌కౌంటర్‌లలో వందలాది మంది మావోయిస్టులు మృత్యువాతకు గురికాగా, స్వల్ప సంఖ్యలో పోలీసు భద్రత బలగాలు మృత్యువాత పడ్డారు. వందలాది మంది పోలీస్ అధికారుల ముందు లొంగిపోయారు.



ఇది ఇలా ఉండగా, శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 17మంది మావోయిస్టులు మరణించిన విషయం మర్చిపోకముందే ఆదివారం సాయంత్రం చత్తీస్‌ఘడ్, బీజాపూర్ పోలీస్ ఉన్నతాధికారుల ముందు 50మంది మావోయిస్టులు లొంగిపోగా, అందులో 14మంది పెద్దపెద్ద క్యాడర్‌లో పనిచేసిన వారు. వారి తలలపై అక్కడి ప్రభుత్వం 68లక్షల రివార్డు ప్రకటించింది. ఇంత లొంగిపోవడంతో మావోయిస్టులకు దండకారణ్యంలో మరో అతిపెద్ద భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయింది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో, మరికొన్ని గంటల్లో భారత ప్రధాని నరేంద్రమోడి పర్యటించవల్సిన సమయంలో ఇంత పెద్ద మొత్తంలో మావోయిస్టులు లొంగిపోవడం చర్చానియాంశంగా మారింది. వరుస ఎన్‌కౌంటర్‌లు జరగడం, వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం, దండకారణ్యంలో మావోయిస్టులకు క్షణం ఒక యుగంలా గడవడం, సమాచార వ్యవస్థ కోల్పోవడం..



## కాంగ్రెస్ ,బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు

# తోడుదొంగలు

### మీడియా సమావేశంలో హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్' సోకిందనీ కాంట్రాక్టుల దగ్గర నుండి పెండింగ్ బిల్లుల వరకు ప్రతి దాంట్లోనూ కమీషన్లు ఇవ్వనిదే పనిచేయడం లేదన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కరప్షన్ వైరస్ మూలంగా అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతున్నారనీ,బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 'పింక్ వైరస్' సోకి తెలంగాణ ప్రజలు నష్టపోయారనీ అన్నారు.

2లో..



## ఆలయాలలో.. భక్తి శ్రద్దలతో

# పంచాగ శ్రవణాలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఉగాది పర్వదినం సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలోని ప్రధాన దేవాలయాలలో ఆదివారం భక్తులు ఎక్కడ చూసిన తండోపతండాలుగా ఆలయాలకు వచ్చి, దేవాలయాలలో వారి ఇష్టదేవతలను దర్శించు కున్నారు. హుజురాబాద్ పట్టణంలోని కెసి కెనాల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, సింగాపూర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, సీతరామచంద్రస్వామి ఆలయం, శివాలయాలలో భక్తులు దర్శించుకోగా, జమ్మికుంటలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం, సీతరామచంద్రస్వామి, శ్రీ విశ్వేశ్వర ఆలయంలో భక్తులు రద్దీగా కనిపించారు.

16లో..

# కాంగ్రెస్ ,బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు తోడుదొంగలు



మొదటి పేజి తరువాయి..

బీజేపీ చేసిన పోరాటాలవల్ల పింక్ వైరస్ పీడ విరిగిందనీ, కాంగ్రెస్ కరప్షన్ వైరస్' బారినుండి బీజేపీ ప్రజలను కాపాడుకుంటామని అన్నారు.పోరాటాలనే వ్యాక్సిన్ గా కాంగ్రెస్ అవినీతిపై యుద్ధం చేయబోతున్నామని అన్నారు.ప్రజలకు సన్నబియ్యం పంపిణీని స్వాగతిస్తున్నామని, బియ్యం ఖర్చంతా కేంద్రమే భరిస్తోందన్నారు. ఒక్కో కిలోకు రూ.40లు మోదీ సర్కారే చెల్లిస్తోందనీ, సన్న బియ్యంవల్ల రాష్ట్ర ప్రభుత్వంపై కిలోకు పడే భారం రూ.10 మాత్రమేనని, రాష్ట్ర సర్కార్ చేసే ఖర్చు కంటే మూడు రెట్లు అదనంగా మోదీ ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. వెంటనే రేషన్ షాపులతోపాటు అంతటా ప్రధాని ఫోటోలు కూడా పెట్టాల్సిందేనని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ కేసును పూర్తిగా నీరుగారుస్తున్నారనీ,శ్రవణ్ రావు సహా అందరికీ బెయిల్ వచ్చేలా చేసి కాంగ్రెస్సే సహకరిస్తోందనీ అన్నారు. ఎలక్షన్ ముందు కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారనీ,కేసీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ కాపాడుతోందన్నారు. కనీసం నోటీసులిచ్చి విచారణ కూడా చేయడం లేదన్నారు.ప్రజలను దారి మళ్లించడానికి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నాయి.,కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలూ మూడు కుమ్మక్కై జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంటూ మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమైనయన్నారు. కొద్దిరోజుల్లో ఆ మూడు పార్టీల అసలు రంగు బయటపడబోతోందన్నారు.

బీఆర్ఎస్ కు అత్యధిక మంది కార్పొరేటర్లున్నా ఎందుకు పోటీ చేయడం లేదన్నారు?జీహెచ్ఎంసీలో బీజేపీకి సరిపడా బలం లేకపోయినా లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నామని అన్నారు.మజ్లిస్ ను గెలిపించేందకు కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉండాలనుకుంటోంది.వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలను తీసుకున్నామని,అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్ లో ఆమోదం పొందడం తధ్యమన్నారు.ఆర్ఎస్ఎస్ దేశభక్తి కలిగిన పార్టీ... ఈ దేశ ధర్మం, సనాతన ధర్మం, హిందూ సమాజ సంఘటితం చేసేందుకు నిరంతరం క్రుషి చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్ అని కొనియాడారు.

ఒవైసీ ఆసుపత్రిలో ఉగ్రవాదులు దొరికారు... దారుస్సలాం టెర్రరిస్టులకు అడ్డాగా మారిందన్నారు. మజ్లిస్ కు తెలంగాణ అంతటా పోటీ చేసే దమ్మే లేదన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి అమ్ముడుపోయే పార్టీ మజ్లిస్ అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు దమ్ముంటే.... జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టి వేర్వేరుగా పోటీ చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజలు ఆ పార్టీలకు గుణ పాఠం చెప్పడం తథ్యమని బండి సంజయ్ అన్నారు.

# బెట్టింగ్ యాప్‌లను ఉపేక్షించేది లేదు

**-అసాంఘీక కార్యకలపాలపై ప్రత్యేక నిఘా**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-కాటారంలో కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించిన మంత్రి**

**-పోలీసు అధికారులను అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు**

*కాటారం, మార్చి 30, ప్రభాతవార్త*



మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్‌లను ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాత సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతను పెడదోవ పట్టిస్తున్న మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్‌ల నియంత్రణ పై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాలను ప్రోత్సహించే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రభుత్వపరంగానే కాకుండా ప్రజల పరంగా తమవంతు బాధ్యత పోషించాలన్నారు. బెట్టింగ్ యాప్‌ల వల్ల అనేక మంది మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడి వారి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లను కట్టడి చేయడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. బెట్టింగ్ యాప్‌ల చేతిలో బలికావద్దని, పోలీస్, ఇతరత్రా శాఖల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మంథని నియోజకవర్గంలోని పోతారంలో ఓవ్యక్తి బెట్టింగ్ యాప్ భారినపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తీవ్రంగా కలచివేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరో కుటుంబంలో జరుగకుండా చర్యలు తీసుకుంటున్న మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మాదక ద్రవ్యా లను ఉపేక్షించబోమని వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్న కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు



ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను ఇట్టే శోధించవచ్చుని, మంథనిలో గట్టు వామన్‌రావు దంపతుల హత్య జరిగినప్పుడు సరైన ఆధారాలు లేకపోవడంతో అనేక మంది నిందితులు తప్పించుకున్నారని మంత్రి అన్నారు. ఇసుక లారీల ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని, లేకపోతే పోలీసులు, రవాణా వాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాలసీ ప్రకారం ఇసుక రవాణా కొనసాగుతుందని మంత్రి తెలిపారు. ఈప్రాంతంలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం జరుగుతుందని అన్నారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడ పట్ల ఎస్పీ కిరణ్ ఖరే, డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ ఈ.నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్‌లను మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్సైలు శ్రీనివాస్, మహేందర్ కుమార్, నరేష్, పవన్, తమాషా రెడ్డి, రమేష్, గీతా రాథోడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ..

మొదటి పేజి తరువాయి..

సమయానికి అన్నపానీయాలు అందకపోవడం, మావోయిస్టుల మానసిక ధైర్యాన్ని ఒకవైపు కుంగిపోయేలా చేసినప్పటికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులు ఉద్యమాన్ని వీడి, జనజీవన స్రవంతిలో కలిసిపోయిన వారికి ప్రభుత్వం అందిస్తున్న పునరావాసకు అకర్షితులైన మావోయిస్టులు లొంగుబాటు దిశగా అడుగులు వేసినట్లు తెలుస్తుంది. లొంగిపోయిన మావోయిస్టులకు అప్పటికప్పుడే 68లక్షల మొత్తాన్ని వారికి అందజేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చెప్పనట్లుగా 2026 మార్చి 31నాటికి మావోయిస్టు పార్టీని పూర్తిగా అస్త్రీరపర్చి, దండకారణ్యంలో వారి మనుగడ లేకుండా చేసి, నక్సల్స్ రహిత భారత్‌గా ప్రకటించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. ఎదిఏమైనప్పటికి ఇంత నిర్బంధంలో ఏప్రిల్ 4వ తారీఖు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మావోయిస్టు పార్టీ బంద్ ప్రకటించడం గమనార్హం.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా తెలిపారు. నెలరోజుల పాటు కఠినమైన నియమ నిష్టలతో, ఎంతో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదర సోదరీమణులు ఉపవాసాన్ని కొనసాగిస్తారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగని పురస్కరించుకొని ముస్లిం లు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాక్షించారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్ష.**

**క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్**

**విశిష్ట ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు**

**తెలిపిన కలెక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 30 ప్రభాతవార్త:*



ఎంతో నిష్ఠతో.. భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకొనే పవిత్ర పండుగ రంజాన్ అని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మతస్తులకు, జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని ఆమె పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తు చేశారు. అల్లా కరుణ, దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యులతో పాటు ఆనందాల నడుమ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ అందరూ సోదరభావంతో మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ మాసం త్యాగం సహనానికి ప్రతీక

**అనుకుషాపూర్ లో ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

*కాటారం, మార్చి 30, ప్రభాతవార్త*

రంజాన్ మాసం త్యాగానికి సహనానికి ప్రతీ కానీ యూత్ కాంగ్రెస్ కాటారం మండల ప్రధాన కార్యదర్శి కర్క ఉమాశంకర్ అన్నారు. ఆదివారం కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని కర్క ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి, ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఇఫ్తార్ విందును కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత, ప్రేమ, సౌబ్రత్రుత్వాన్ని పెంపొందించే మాసమే రంజాన్ మాసం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా వెనుగుమట్ల వాసి రాజేశ్వర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు వెల్లడించారు. హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గడ్డం రాజేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించారు. కాగా రాజేశ్వర్ రెడ్డి హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేయగా మొత్తం ఓట్లు 6200 ల కు గాను 3600 ఓట్లు పోల్ కాగా రాజేశ్వర్ రెడ్డి పై ముగ్గురు పోటీ చేయగా 1,176 ఓట్ల తో రాజేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. కాగా రాజేశ్వర్ రెడ్డి ఎన్నిక పట్ల జగిత్యాల బార్ అసోసియేషన్ కార్యవర్గము, న్యాయవాదులు, పబ్లిక్ ప్యా సెక్యూటార్ రామకృష్ణారావు, భరత్ కుమార్, రామచంద్ర రెడ్డి ,దివాకర్ రెడ్డి, తోటి మిత్రులు, వెనుగుమట్ల గ్రామ ప్రజలు అభినందనలు వ్యక్తం చేశారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్ ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానం వాకర్స్ అసోసియేషన్ల వారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయడం అభినందనీయం ప్రతి ఒక్కరూ వారి వారి సంస్కృతి సాంప్రదాయాలను రక్షి స్తూ ఇతర మతల వారిని గౌరవించాలి తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీకి ఏర్పాటుకు ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారు. బడ్జెట్లో 800 కోట్లు క్రీడా రంగానికి కేటాయించడం జరిగింది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు క్రీడా రంగాల్లో తెలంగాణ క్రీడాకారులు ఇతర రాష్ట్రాల క్రీడాకారుల వలే సత్తా చాటే విధంగా క్రీడాకారులకు అనుకూలమైన వాతావరణం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు కానుంది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి తో ఏడాదిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు 200 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా..జగిత్యాల పట్టణ అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,ప్రజాప్రతినిధులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాంగ శ్రవణ మహోత్సవం

నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా దేవాలయాల ప్రాంగణంలో పంచాంగ శ్రవణ పటన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు.

## ప్రమాదకరంగా టీ ఫైబర్ గోతులు

చందుర్తి మార్చి 30 ప్రభాతవార్త:



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామం నుండి ఆసిరెడ్డి పల్లె గ్రామం వరకు టీ ఫైబర్ కనెక్షన్ కోసం తవ్విన గోతులను పూడ్చకపోవడంతో ఆ గోతులు ప్రమాదకరంగా మారాయి.ఆసిరెడ్డి పల్లె గ్రామంలో రేషం రామస్వామి ఇంటి ముందు టీ ఫైబర్ గోతులు ప్రమాద కరంగా మారడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి, గుత్తేదారు గోతులను పూడ్చక పోవడంతో ద్విచక్ర వాహనం వారు, మూగజీవులు ప్రమాదాల బారిన పడుతు న్నాయి, ఇప్పటికైనా టీ ఫైబర్ అధికారులు స్పందించి ప్రమాద కరంగా మారిన గోతులను పూడ్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ వితరణ

చందుర్తి మార్చి 30 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ లేనందున వేసవిలో కేంద్రానికి వచ్చే చిన్నారులు ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న స్వేచ్ఛ యూత్ క్లబ్ సభ్యులు అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ అందించారు, యూత్ క్లబ్ అధ్యక్షులు పోతుగంటి రంజిత్ నేతృత్వంలో ఫ్యాన్ వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నాగరాజు , అరుణ్, వికాస్, పవన్, మహేష్ , దీపక్ ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## అంబేద్కర్ రాజ్యాంగమే భావితరాలకు స్ఫూర్తి

తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భావితరాలకు స్ఫూర్తి అని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారుదేశానికి డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం. ఆయన జీవితంలో చేసిన త్యాగాలు, రచనలపై సంక్షి ప్త సందేశం ఇవ్వటం, వారి వారసత్వ గౌరవ వందనంగా ఒక్క నిమిషం మోనం పాటించటం కార్యాచరణతో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం తహసీల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన, పిడిత,బడుగు బలహీన వర్గాల కొరకు అంబేద్కర్ తన కుటుంబం, జీవితాన్నే త్యాగం చేశారు. అలాంటి మహనీయుదుని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. మహిళలు రాజకీయాల్లో రానిస్తున్నారంటే అంబేద్కర్ గారే కారణం. చదువు ద్వారా మాత్రమే సమాజంలో గౌరవించబడుతామని చెప్పిన అంబేద్కర్ బాటలో నడవాలని అభిప్రాయపడ్డారు. బాబా సాహెబ్ గారు రాజ్యాంగంలో కలిపించిన రాజకీయ హక్కులతోనే బహుజనులు పదవులు పొందగలుగుతున్నారని, ఆ విధంగా తాను మున్సిపల్ చైర్ పర్సన్ కాగలిగాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తరి ప్రభాకర్, నర్ర రాజేందర్, మద్దెల నారాయణ, బొల్లం విజయ్,దుమాల రాజ్ కుమార్, నక్క విజయ్, బండ శంకర్, తంగెల్లా సత్తయ్య, నకుమ్మల్ల లక్ష్మీ మ్మనారాయణ, పులి గోవర్ధన్, కంటే అంజయ్య, గజ్జెల రాజు, దాసరి లచ్చయ్య, మ్యాదరి రమేష్, బొల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ సందర్భంగా ఎడ్ల బండ్ల పోటీలు

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శకల్ల గ్రామంలో ఉగాది పండగ సందర్భంగా మహాదేవ హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల పోటీలు ప్రారంభించారు ప్రత్యేక ఆహ్వానితులు స్థానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ తాజా మాజి జెడ్పిటిసి బాదినేని రాజేందర్ పాల్గొని మహాదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎడ్లబండ్ల పోటీలు ప్రారంభించారు ఆలయకమిటీ చైర్మన్ ఠాగూర్ సుధీర్ సింగ్ అతిథులకు శాలువతో సన్మానించారు ఎడ్ల కచరాల పోటీల్లో గెలుపొందిన వారికి పావుతులం బంగారం రెండో బహుమతి పావుతుల వెండి మూడో బహుమతిగా బత్తులాల వెండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది ఆలయ కమిటీ చైర్మన్ ఠాకూర్ సుధీర్ సింగ్ మాట్లాడుతూ మాకు బహుమతులకు సహక సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామ మాజీ సర్పంచ్ వెలుగటూరి మమత రమేష్ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో బేతి రాజిరెడ్డి నివాసం షార్ట్ సర్క్యూట్ ప్రమాదం జరగగా వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట నాయకులు తదితరులు ఉన్నారు

## ద్వజస్థంబం ఏర్పాటుకు ముందుకు వచ్చిన యువకులు

చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలో ద్వజస్థంబం ఏర్పాటుకు గ్రామ యువకులు ముందుకు వచ్చారు. గ్రామంలోని శ్రీలక్ష్మినర్సింహస్వామి జాతర హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని వైభవంగా జరుగుతుంది. కాగా ఆలయం వద్ద ద్వజస్థంబం ఏర్పాటుకు గ్రామ యువకులు ముందుకు వచ్చారు. గ్రామంలోని బాల్యమిత్రులు ఆదివారం ఆలయానికి చేరుకున్నారు. సుమారు రూ.2లక్షల వ్యయంతో ద్వజస్థంబాన్ని ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ మేరకు ఆలయ పూజారి శివకృష్ణమాచార్యులుకు హామి ఇచ్చారు. ఇందుకు ఆలయ కమిటి సభ్యులు సంతోషం వ్యక్తం చేసి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు మంద నాగరాజు, దౌతపురం రఘు, సున్నం రవికుమార్, ఈర నవీన్, కుండె అఖిల్, బాదావత్ నాగరాజు తదితరులు ఉన్నారు.

## వైభవంగా ఉగాధి పర్వదిన వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త

ఉగాధి పర్వదిన వేడుకలు మండల ప్రజలు ఆదివారం జరుపుకున్నారు. తొలి సంవత్సరాదికి గుర్తుగా ప్రజలు ఉగాధి రోజున ఎంతో సంతోషంగా జరుపుకుంటారు.ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇళ్లల్లో షడ్రుచులతో చేసిన ఉగాధి పచ్చడిని సేవించారు. ముఖ్యంగా రైతులు సాంప్రదాయ బద్దంగా తాము నిత్యం ఉపయోగించే వ్యవసాయ పనిముట్లతో పాటు పశువులను శుభ్రం చేసి పూజించారు. అలాగే చెన్నారావుపేట శివాలయంలో ఆలయ పూజారి శివశాస్త్రి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించగా ప్రజలు తరళివచ్చి పంచాంగాన్ని ఆలకించారు.

# ఐక్యమత్యంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

## తొలి జిల్లా పరిషత్ చైర్మన్ దావా వసంత

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



ఐకమత్యం తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చని తొలి జిల్లా పరిషత్ చైర్మన్ దావా వసంత సురేష్ అన్నారు. జగిత్యాల పట్టణములో ఆదివారం మున్నూరు కాపు వర్తక సంఘం అధ్యక్షుడు ధీటి అంజయ్య పటేల్ ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, బూరెలు కులస్తులకు పంపిణీ చేశారు. అనంతరం వసంత మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు బాగుంటే దేశం బాగుంటుందని, వ్యవసాయమే కులవృత్తి గల మున్నూరు కాపులకు, జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జెనెరల్ హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ శ్రీరామ నవమి పండుగను మున్నూరు కాపు ల శుభ దినోత్స వంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు ల నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఎప్రిల్ 3 న జరిగే మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జెనెరల్ హరి ఆశోక్ కుమార్, కల్యాణ మండపం అధ్యక్షుడు బండారి రాజ్ కుమార్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కందుకూరి రవి బాబు, వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి జంగిలి రవి పటేల్, జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షుడు వంగల రమేష్, బి.జే.పి. పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, చిట్ల రమణ, శీలం ప్రవీణ్, పుప్పాల రాజేష్, ములాసపు రాజన్న, గంగిలి కృష్ణానంద రెడ్డి, పుప్పాల నర్సింగరావు, ఏనుగుల రాజేందర్, చిట్ల శ్రీనివాస్, కొలగాని సత్యం, మాసం రమేష్, జంగిలి అనిల్, తిరాందాస్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల సంక్షేమమే గాయత్రి బ్యాంకు లక్ష్యం

**- నూతనంగా 15 శాఖలు ఏర్పాటుకు అనుమతులు**

**- గాయత్రి బ్యాంక్ సీఈవో శ్రీనివాస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఖాతాదారుల సంక్షేమమే గాయత్రి బ్యాంకు లక్ష్యమని గాయత్రి బ్యాంక్ సీఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూతెలంగాణ ఆంధ్ర్రప్రదేశ్ లో మరో 15 నూతన శాఖలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని శాఖల క్రింద 338 బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను నియమించి అనేక సేవలను వినియోగదారుల చెంతకు అందిస్తున్నాము. అలాగే త్వరలో ఇంటర్నెట్ బ్యాంకింగ్, డైరెక్ట్ ఆర్.టి.జి.ఎస్ వంటి సేవలను ప్రారంబించబోతున్నాము అన్నారుబ్రాంచీల విస్తరణతో పాటుగా 2026 మార్చి నాటికి 10 లక్షల క్లైంటేల్ బేస్ ను సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాము అన్నారుఇట్టి అభివృ ద్ధికి కారణమైన 7 లక్షల 88 వేల మంది వినియో గదారులకు, భారతీయ రిజర్వు బ్యాంకు అధికా రులకు, సహకార అధికారులకు, శ్రేయోభి లాషులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము అన్నారు. మా యొక్క



ప్రతి ముందడుగులో మా వెన్నంటి ఉండి, బ్యాంకు యొక్క ఉన్నతికి కృషిచేస్తున్న సోదరులందరికి పేరుపేరున మా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ రామ్ సత్యనారాయణ జనరల్ మేనేజర్, శ్రీలత, డిప్యూటీ జనరల్ మేనేజర్ సి.హెచ్. కృష్ణా రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక పట్టణంలో శ్రీ లక్ష్మీ గణేష్ మందిరంలో ద్వజారోహణం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:





జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్ లోని శ్రీ లక్ష్మీ గణేష్ మందిరంలో ప్రముఖ జ్యోతిష వాస్తు పౌరాణిక వేద పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక గారు మరియు వేద పండితులు నంబి వాసుదేవాచార్య కౌశిక గారు ద్వజారోహణం గావించి, ఉగాది ప్రాశ స్త్యాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోటగిరి శ్రవణ్ కుమార్ జిల్లా ప్రభాకర్ యాదగిరి మారుతి రావు సామాజిక కార్యకర్త తవు టు రామచంద్రం, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ లలిత ఆల్టర్నేటివ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో శ్రీ లలిత ఆల్టర్నేటివ్ సెంటర్ ప్రారంభోత్స వ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు వారి వెంట మండల అధ్యక్షులు ఆనందరావు సీనియర్ నాయకులు గంగిరెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ నక్క రాధ మాజీ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి రాజిరెడ్డి సురేష్ గోపాల్ మహిళలు నాయకులు తదితరులు ఉన్నారు




# ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూషన్ ను ప్రారంభించిన మండల విద్యాధికారి

- విద్యార్థుల భవిష్యత్తుకు అంత కంప్యూటర్ యుగమే

- ఎంఈఓ నాగభూషణం

బీర్పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో నూతనంగా ప్రారంభించబడిన ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూషన్ ను మండల విద్యాధికారి నాగభూషణం చేతుల మీదుగా ప్రారంభించారు. ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూట్ పాకాల రాజేష్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఇషా కంప్యూటర్ వారు మాట్లాడుతూ బీర్పూర్ మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ను తుంగుర్ గ్రామంలో ప్రారంభించినట్టు తెలిపారు. చిన్న పిల్లలకు పెద్దలకు గృహిణులకు వేసవి సెలవులలో అన్ని రకాల బేసిక్ కోర్సుల నుండి అడ్వాన్స్ లెవెల్ ఏఐ టెక్నాలజీ తో కంప్యూటర్ కోర్సులు నేర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ముందుగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు రెండు కోర్సులు ట్రైనింగ్ ఇస్తున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలు కంప్యూటర్ కోర్సుల వివరాల కోసం 9948536956, 9502252277 నెంబర్ లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు తుంగూరు గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంపై విద్యార్థులకు అవగాహన

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడిగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జపాక సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం రోజు పీఎం శ్రీ పథకంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ పై మొక్కలు నాటడం వాటి సంరక్షణ మొక్కలు ఉపయోగాలు, కిచెన్ గార్డెన్ పౌష్టికాహారం ఆరోగ్యం గూర్చి విద్యార్థులకు ఎక్స్పర్ట్ టాకింగ్ మరియు యూత్ అండ్ ఎకో క్లబ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండలంలోని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గంగారం, మరియు బీట్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారనీ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలకు అవినాభావ సంబంధం ఉందని చెట్లు ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారనీ తెలిపారు. మానవ మనుగడకు చెట్లు ముఖ్యం కాబట్టి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడాలని పర్యావరణ పరిరక్షణ గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు, అనంతరం వివిధ రకాల పూల మొక్కలు మల్లె, గులాబీ, గడ్డి గులాబీ, మందారం ఎగ్స్రా, అలోవెరా, వేప, కరివేపా, మొక్కలను నాటించే కార్యక్రమం చేసి, అనంతరం ప్రధానోపాధ్యాయులు ఫారెస్ట్ సెక్షన్ అధికారులు గంగారం మరియు బీట్ అధికారి కిరణ్ కుమార్ కి ఘనంగా సన్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు భోగ నాగరాణి, స్వరూప మోనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం విశ్వ వసునామ సంవత్సరాన్ని పుర స్కరించుకుని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హాజరై ఉగాది పచ్చడి వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ఉగాది పచ్చడి జీవితంలోని విభిన్న అనుభవాలను సూచించే గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం గత 20 సంవత్సరాల నుండి నిర్వహించే ఈ కార్యక్రమం అభినందనీయమని ఆయన ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం అధ్యక్షులు కొండ మురళి, కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్ కోశాధికారి మద్దినపల్లి స్వామి ,సంఘం మాజీ అధ్యక్షులు చుతహరి గజేంద్ర భీష్మచారి, కొడిమ్యాల వెంకటస్వామి, మ్యాడాపు అశోక్, చంద్రగిరి రామకృష్ణ, ఎదులాపురం కుమార్, మానాల గంగాధర్, వంశి, భూమేశ్వర్, తిప్పారపు లక్ష్మణ్, అందే శ్రీనివాస్, యాడవు శీను, శ్రీ వేణు, గుగ్గిళ్ళ లక్ష్మణ్, తిరుపతి, శంకర్, రాజన్న, గడిపల్లి కృష్ణ ,వుడ్ కార్పెంటర్ అధ్యక్షులు శంభోజి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ ఉజ్జల బుచ్చిరెడ్డి తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# హిందూ వాహిని ఆధ్వర్యంలో పచ్చడి, హనుమాన్ జండాల పంపిణీ

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా ఓదెల హిందూ వాహిని హిందూ బందువుల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి మరియు హనుమాన్ జెండాల పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మ్యొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడ కుంట చిన్న స్వామి పాల్గొని కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఉగాది పచ్చడి అందజేసి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపినారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన హిందూ వాహిని సభ్యులు మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా మనం అందరం విశ్వ వసు నామ సంవత్సరంలో కి అడుగు పెడుతున్నాం విశ్వం వసతి అంటే విశ్వశానికి నివాసాన్ని కలిగించిన వాడు భగవంతుడు అనీ ఈ పేరు మహావిష్ణువుకు వర్తిస్తుంది అనీ శుభాకారకుడు అయినా శ్రీహరి పేరిట ఉన్న ఈ ఏడాది అందరిలో సంతోషాలను ప్రేమనురాగాలను పెంపొందిస్తుందని వారు అన్నారు మరియు గ్రామంలో ప్రజలు అందరు సుఖసంతోషాలతో తెలుగు సంవత్సరాన్ని స్వాగతిస్తూ ప్రజలు సంతోషంగా ఉండాలని వారు కొరకున్నారు ఈ కార్యక్రమం లో హిందూ వాహిని మండలం అధ్యక్షులు శాతల్ల కుమార్ హిందూ వాహిని సభ్యులు దాత రాకేష్ మెరుగు సారంగం రామినేని రాజేంద్రప్రసాద్ రామినేని శివకుమార్ తీర్థాల కుమారస్వామి లతోపాటు హిందూ వాహిని సభ్యులు ఇతరులు పాల్గొన్నారు



# మెట్‌పల్లి వార్త

## శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ,మెట్పల్లి పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు, చాడ సురేష్ ,ఎల్మీ రవి, కొత్త నవీన్, దొంతుల లక్ష్మీనారాయణ, కోట కిరణ్ కుమార్, చిటిమిల్లి శ్రీనివాస్, సాయిరాం, నరేందుల రవి ,మహాజన్ శివకుమార్, పాల్గొన్నారు.కాగా మేడిపల్లి మారుతి శర్మ, సంఘంపట్ల రవీందర్ శర్మ లు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఘనంగా ఉగాది వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు ఆదివారం ఆయా గ్రామాల్లో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న. ఆలయాల్లో అర్చకులు పంచాంగా శ్రావాణాన్ని పట్టించి భక్తులకు చదివి వినిపించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్ని విజయాలే జరుగాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అర్చకులు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీ నాయకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎడ్ల బండ్ల పోటీలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం రోజున ఉగాది పండుగ సందర్భంగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ ఎడ్ల బండ్ల పోటీలు సంకేండ్ల లక్ష్మి నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీలో మొదటి బహుమతి తమ్ముడి ప్రవీణ్ 10 తులాల వెండి గెలుపొందారు. అందించిన వారు ఇస్కిల్ల మనోహర్,రెండో బహుమతి పెసరు రాజు 5 తులాల వెండి గెలుపొందారు.అందించిన వారు పెసరు రాజేశం,మూడో బహుమతి రెడ్డిమల్ల కాంతయ్య 3 తులాల వెండి గెలుపొందారు. అందించిన వారు మూడపెల్లి స్వామి.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నెమలిని అప్పగించిన పోత్కపల్లి పోలీసులు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో నెమలి ప్రవేశించగా గ్రామస్తులు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న బ్లూ కోర్టు పోలీసులు శంకర్, రామకృష్ణ నెమలిని స్వాధీనం చేసుకొని వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేశారు సమాచారం అందుకున్న బీట్ ఆఫీసర్ తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని నెమలిని స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా నెమలిని అప్పజెప్పిన జిలకుంట గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపిన పోత్కపల్లి పోలీసులు, బీట్ ఆఫీసర్ తిరుపతి ఉన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు అన్నదానం

భూపాలపల్లి, మార్చి 30, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు గ్రామానికి చెందిన కేటీకే ఒకటవగని జనరల్ మజ్దూర్ అజ్మీర లహరి రమేష్ దంపతుల కుమారుడు లిహన్ష రెండవ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఆత్మీయత సేవా సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని దివ్యాంగులకు సీట్లు అన్నదానం పంపిణీ చేశారు. లహరి రమేష్ ఆశ్రమణి నిర్వాహకులు రజిత ఆత్మీయత సేవా సొసైటీ అధ్యక్షులు మహేందర్ పాల్గొన్నారు.

# విజయవంతమైన జాతీయ మహాసభలు

## మే 20న దేశవ్యాప్త సమ్మె

భూపాలపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ 11వ జాతీయ మహాసభలు ఈనెల 28,29,30 తేదీలో జార్ఖండ్ రాష్ట్రం రాంచీ లో విజయవంతంగా ముగిశాయని భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గనుల కార్మికులు కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల నష్టపోతున్నారని, ఈ మహాసభలలో ఈ విధానాలపై సుధీర్ఘంగా చర్చించటం జరిగిందన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ కోల్ ఇండియాలో అమలు చేస్తున్న అగ్రిమెంట్లను సింగరేణిలో అమలు చేయకపోవడం మరియు సింగరేణిలో దీర్ఘకాలికంగా పెండింగ్ సమస్యలపై చర్చించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో బొగ్గు సంస్థల పరిరక్షణతో పాటు కార్మికుల పలు సమస్యలపై చేయబోయే ఆందోళనలకు పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు . కేంద్ర ప్రభుత్వం కార్మికులకు చట్టబద్ధంగా ఉన్న హక్కులను లేకుండా బానిసత్వంలోకి నెట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందని ఈ విధానాలకు నిరసనగా మే 20న ప్రభుత్వ రంగ పరిశ్రమలతో పాటు బొగ్గు గని కార్మికులు కూడా ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ముగ్గురు, ఆఫీస్ బేరర్స్, వర్కింగ్ కమిటీ ఎనిమిది మందిని సింగరేణి నుండి ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. జాతీయ అధ్యక్షులుగా శ్రీవత్సవ, జాతీయ ప్రధాన కార్యదర్శిగా డిడి రామానందం ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సింగరేణి నుండి ఉపాధ్యక్షులుగా తుమ్మల రాజారెడ్డి, కార్యదర్శులుగా మంద నరసింహారావు, అల్లి రాజేందర్లతో పాటు వర్కింగ్ కమిటీ సభ్యులుగా మెండే శ్రీనివాస్, మేదరి సారయ్య, విజయగిరి శ్రీనివాస్, కంపేటి రాజయ్య, కుంట ప్రవీణ్ కుమార్ , వెంగళ శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, కొంపేటి రాజయ్య, సుమన్ , వెంగల శ్రీనివాస్ ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నుండి సీతామహాలక్ష్మి ్మ, దబ్బేటి లక్ష్మీ ్మ పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

శ్రీ విశ్వా వసు తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలు ఆదివారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. ఉగాది పర్వదినం పురస్కరించుకొని పలు గ్రామాలలో పంచాంగ శ్రవణం చేశారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం వైభవంగా జరిగింది. గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ పంచాంగ శ్రవణం గావించారు. ఆలయం ముందు పలు వాహనాలకు ఆయుధపూజ నిర్వహించారు. ఆయుధ పూజా అనంతరం వాహనాలను ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు, గ్రామ పుర ప్రముఖులు భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. అనంతరము స్వామివారిని



దర్శించుకున్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పెద్ద ఎత్తున ప్రజలు ఉగాది పర్వదిన వేడుకలలో పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

# ఘనంగా ఉగాది వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉగాది పండగ పురస్కరించుకొని పలు ఆలయాలలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. పలు ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివాలయం, వెంకటేశ్వర ఆలయం, మార్కండేయ దేవాలయం, వైశ్య భవనంలో పంచాంగ శ్రవణాన్ని పండితులు చేశారు.

# మైనార్టీలకు రంజాన్ కిట్ల పంపిణీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మైనార్టీ సహోదరుల అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలో పలువురు నిరుపేద ముస్లిం ప్రజలకు ఆదివారం రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. సిద్దిపేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిట్లను ముస్లిం ప్రజలకు అందజేశారు. దాదాపు 100 నిత్యవసర కిట్లను ముస్లింలకు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి సిద్దిపేట ఫౌండేషన్ వారు పేద ముస్లిం ప్రజలకు కిట్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కిట్ల పంపిణీ ద్వారా నిరుపేద పేద ముస్లిం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదల ముఖంలో సంతోషం చూడాలని లక్ష్యంతో పేద కుటుంబాలకు అందజేయడం ద్వారా వారికి ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. కిట్లు అందజేసిన ఫౌండేషన్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు



తెలిపారు. కార్యక్రమంలో అనంతరం సిద్దిపేట ఫౌండేషన్ చైర్మన్ సాదత్ నజీర్, జామే మస్జీద్ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, మాజీ అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్ అలీ సాదత్, వాక్ బోర్డ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు అస్లాం, సయ్యద్ జుబేర్, నుస్రత్ తుల్లా, వసీం ముస్తఫా శబాజ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# మల్లిఖార్జునకు రవీంద్రభారతిలో ఘనంగా ఉగాది పురస్కారం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*



తెలుగు ప్రజల పవిత్ర పర్వదినమైన ఉగాది పండుగను పురస్కరించుకుని ఆదివారం రాష్ట్రరాజదాని హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో మా ఊరి పురోహితుడు.. కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి ప్రదాన అర్చకులైన మహదేవుని మల్లిఖార్జునకు రాష్ట్ర ప్రభుత్వ దేవాదేయ, ధర్మదయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ రామఅయ్యర్, కమీషనర్ శ్రీధర్‌ల చేతుల మీదుగా మల్లిఖార్జున్‌ను ఘనంగా సత్కరించి, శాలువాలతో సత్కరించి మెమెంటోను అందజేసారు. ఒకనాటి మా ఊరి అల్లుడు.. పురోహితుడైన మల్లిఖార్జునకు అత్యున్నత పురస్కారం రావడం పట్ల కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఘన్ముక్కుల గ్రామస్తులు హర్షధ్వనాలు వ్యక్తం చేస్తున్నారు. మల్లిఖార్జున్ మూడు దశాబ్దాలుగా కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి ఆలయంలో సేవలందిస్తూ, ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహాకారంతో

రాష్ట్ర ప్రభుత్వ సహాకారంతో అంచలంచెలుగా ఆలయ అభివృద్ధికి కృషి చేసిన మల్లిఖార్జున్, ప్రస్తుతం ఆలయ ప్రధాన అర్చకుడిగా కొనసాగుతున్నాడు. 1996 నుండి వంశపారంపర్య అర్చకుడిగా విధుల్లో చేరిన మల్లిఖార్జున్ దేవాదయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్చక ప్రవేశ, వర, ప్రవర, పరిక్షల్లో అత్యంత ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణులయ్యారు. ఆ తర్వాత 2010లో ముఖ్య అర్చకుడిగా 2013లో ఉప ప్రధాన అర్చకుడిగా పదోన్నతులు పొందారు. 2020లో మల్లిఖార్జున్ ప్రధాన అర్చకుడిగా నియామకమయ్యాడు. అప్పటి నుండి కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో ప్రతియేట జరిగి, ఉత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు, వార్షికోత్సవాలు ఆయన ఆధ్వర్యంలోనే అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ, ప్రభుత్వానికి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చారు. 2018లో మహాకుంభాభిషేకం, 2023లో రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో మల్లిఖార్జున్ ప్రధాన పాత్ర పోషించారు. కొమురవెల్లి దేవాలయం దినదిన ప్రవర్తమానం అవుతూ, రాష్ట్రంలో ప్రముఖ దేవలయాల సరసన చేర్చిన ఘనత మల్లిఖార్జున్‌కే దక్కిందని దేవాదయ శాఖ అధికారులు కొమురవెల్లి ప్రాంత ప్రజలు హుజురాబాద్ ప్రాంత ఘన్ముక్కులకు చెందిన ఈ ప్రాంత ప్రజలు గొప్పగా కొనియాడుతున్నారు. ఉగాది పురస్కారం అందుకున్న మల్లిఖార్జున్‌కు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు అభినందనలు తెలిపారు.

# మన్ కీ బాత్ గొప్ప కార్యక్రమం

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే మన్ కి బాత్ గొప్ప కార్యక్రమం అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని 165 వ బూత్ (హౌసింగ్ బోర్డ్ కాలనీ)లో సంపత్ రావు బూత్ శ్రేణులతో కలసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత దేశంలో ఉండే అనేక రకాల విషయాలను ప్రజలకు తెలియజేయడం కోసం మన్ కీ బాత్ (మనసులో మాట) కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3 వ తేదీన ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు జీడి మల్లేష్, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు మదిరే రవీందర్, బిజెపి నాయకులు మోడం రాజు, బూరుగుపల్లి రాము, ఉడుగుల మహేందర్, 165వ బూత్ నాయకులు కొలను సంతోష్ రెడ్డి, భాషబోయిన కొమురయ్య, పసునూటి శివ, ముంజల సాయి, సతీష్, మంగ పురుషోత్తం, తోడేటి వంశీ, శ్రీవర్ధి ప్రవీణ్, మేడిపల్లి రమేష్, మసాడి లింగారావు, గోనె రమేష్, గండ్ర రాజు, లింగంపల్లి దేవేందర్, న్యాత రాజు, రేనుకుంట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు సంవత్సరాది వేడుకలు

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*

విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది వేడుకలను అదివారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగాహిందువులు ఘనంగా జరుపుకున్నారు. తెలుగు వారి తొలి పండుగ ఉగాది పురస్కరించుకొని ఇళ్లు వ్యాపార సంస్థలకుమామిడి తోరణాలు పూలతో సంప్రదాయరీతిలో అలంకరించి చిన్నా పెద్ద కొత్త దుస్తులు ధరించి అలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ఉగాది పచ్చడిని తీర్ధ ప్రసాదంగాపంపిణీ చేశారు. అనంతరం పంచాంగ శ్రవణం ఏర్పాటు చేసిన వేద బ్రాహ్మణులు విశ్వావసు నామ సంవత్సరంలో అభివృద్ధి వ్యక్తుల రాశి ఫలితాలతో పాటు పాడి పంటలు, వాతావరణ పరిస్థితుల గురించి ప్రజలకు వివరించారు.ఉగాది వేడుకల్లో భాగంగా హనుమాన్‌పేట శ్రీ సీతారామమందిరంలో శతాబ్ధి పంచాంగ కర్త పెండ్యాల హనువ ంతురావునామ సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించగా అలయ కమిటి ప్రతినిధులు పెండ్యాలను ఘనంగా సత్కరించారు.అదే విధంగా మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగాఅదివారం తెల్లవారుజామున శ్రీ కనకదుర్గా, మహాలక్ష్మి, మహాసరస్వతి, గణపతి, సుబ్రమణ్యేశ్వర, నవగ్రహసహిత దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉగాది పచ్చడిని తీర్థప్రసాదంగా పంపిణీ చేశారు.పద్మశాలి సంఘం అధ్వర్యంలో ఉగాది వేడుకలు..మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం అధ్వర్యంలో అదివారం సంఘం భవనంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సర ఉగాదిరోజున పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. అయా రాశుల అదాయ వ్యయాలు లాభ నస్టాలుక్లుప్తంగా వివరించారు. వ్యవసాయం, పారిశ్రామికరంగం, విద్యా, వైద్యం, యువకులు,విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, కార్మికులకు రాశి ఫలాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కన్వీనర్ బావండ్ల పాండు, బిసి జేఏసి రాష్ట్రనాయకులు మారం శ్రీనివాస్, నాయకులు రాపోలు వెంకటేశ్వర్లు, రాంబాబు, రామప్రసాద్, కృష్ణయ్య, కోడి జనార్ధన్‌లు పాల్గొనగా పంచాంగ శ్రవణం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది మదాస్ భరత్‌చంద్ర యువతకు స్ఫూర్తి ప్రధాత అని నల్లగొండజిల్లా ప్రఖ్యాత సోషల్‌సర్వీస్ అర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్‌షేక్ అన్నారు.పవిత్ర రంజాన్ మాసం చివరి రోజైన అదివారం 10మంది ముస్లీం కుటుంబాలకు సేమియా కిట్లు పంపిణీ చేసేందుకు అయన ముందుకు రావడం అభినందనీయమన్నారు. పట్టణంలోనివిద్యానగర్ కాలనీలో మదాస్ భరత్ చంద్ర అర్థిక సహకారంతో అందజేసిన కిట్లను హమీద్ పంపిణీ చేశారు.రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లీం సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించాలని అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్థార్‌నాయబ్, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు





**వేములవాడ, ప్రభాతవార్త.**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు గావించారు. ఆలయం లోపల స్వస్తి పుణ్య వచనం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌పై పంచాంగ శ్రవణ వేడుకలు నిర్వహించారు. పంచాంగ శ్రవణ వేడుకల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అర్చకులను సత్కరించారు. కల్యాణ మండపంలో ఉత్సవ మూర్తుల ముందు అర్చకులు పంచాంగ పూజ చేశారు. ఉగాది సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకొని తరించారు.

# టి ఆర్ నగర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





జగిత్యాల పట్టణములో టి ఆర్ నగర్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఆదివారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని, ప్రార్ధనలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మత బేధం లేకుండా అందరూ కలిసి ఉండాలి. ప్రతి ఒక్కరూ పేదరికం పై కొట్లాడాలి.. స్వార్థం కోసం కుల మత వర్గ భేదాలు సృష్టించే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి. టి ఆర్ నగర్ లో దాదాపు 300 మంది నిరుపేదలకు డబల్ బెడ్ రూం ఇండ్ల ను మంజూరు చేశాం..నుకపల్లి డబల్ బెడ్ రూం, ఇందిరమ్మ కాలని ని జగిత్యాల పట్టణం లో కలుపుతాం..గెజిట్ మాత్రమే రావల్సి ఉంది. టి ఆర్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎస్ఐ సదాకర్, మాజీ కౌన్సిలర్ చాంద్ పాషా, సదర్ లు కుదురథ్ ,సాబిర్, హామీద్, నాయకులు రవి ,ఆమీన్ షబ్బీర్, సుధాకర్, శరత్ రావు, కుడుకల లక్ష్మణ్, సంకే మహేష్, ఇమ్రాన్ మొలిసాబ్, రహీం, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతిని ప్రతి ఒక్కరు ఆరాధించాలి

**సామాజిక సమరసత వేదిక**
**రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





హిందూ సంస్కృతిని ప్రతి ఒక్కరు ఆరాధించాలని ప్రపంచంలో అత్యంత పురాతనమైనది మన హిందూ సంస్కృతి, సనాతన ధర్మం అని, దీని పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉగాది ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ పచ్చునూరి ప్రవీణ్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఆధునిక శాస్త్రవేత్తల ఊహకు కూడా అందని విధంగా వేల సంవత్సరాల క్రితమే మన పూర్వీకులు కాలాన్ని విభజించారని వివరించారు. మహాయుగాలు, యుగాలు, మన్వంతరాలు, సంవత్సరాలు... ఇలా శాస్త్రీయమైన రీతిలో కాలాన్ని విభజించారని తెలిపారు. ఖగోళ జ్ఞానంలో కూడా మన పూర్వీకుల గొప్పతనం సాటిలేనిదని సోదాహరణంగా వివరించారు. మన ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను పూర్తిగా తెలుసుకోకుండా విదేశీ సంస్కృతి మోజులో పడి మన జీవితాలను, దేశాన్ని పతనావస్థలోకి తీసుకెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం యువతకు మన పూర్వీకుల సాంస్కృతిక వైభవాన్ని తెలపాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒకప్పుడు అమ్మ ఒడి, బడి, గుడి సంస్కార కేంద్రాలుగా ఉండేవని నేడు అవి పతనం కావడం వల్లే నేటి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. మనదైన కుటుంబ వ్యవస్థను , పర్యావరణాన్ని కాపాడుకుంటూ సనాతన ధర్మాన్ని ఆచరించినట్లయితే భారత్ రాబోయే రోజుల్లో విశ్వ గురువుగా అవతరిస్తుందని, ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్, జిల్లా, నగర సంఘ చాలకులు డాక్టర్ భీమనాతిని శంకర్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, జీడిగె పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి ఆవాసంలో ఉగాది వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం లో ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర ఉగాది పండుగ సంబరాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు విద్యతోపాటు భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను సైతం బోధించడం అభినందనీయం అని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . గీత విద్యాలయం, వాల్మీకి ఆవాసం కు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాస అధ్యక్షులు పురుషోత్తం, సీనియర్ వైద్యులు డా. శంకర్ ,కార్యదర్శి మదన్ మోహన్ రావు, అశోక్ రావు ,సంపూర్ణ చారి, కైలాసం, మధుకర్, మహిపాల్ రెడ్డి ,హరీష్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వరరావు ,మల్లేశం ,కాశీరాం, నాయకులు ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు



## ఎడ్ల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో ఉగాది పర్వదినన్ని పురస్కరించుకొని ఎడ్ల బండ్ల పోటీలను ఘనంగా నిర్వహించారు. శ్రీ బీర్పూర్ లక్ష్మీ ్మ నరసింహ స్వామి గుట్ట కింది పరిసరాలలో ఎడ్లబండ్ల పోటీలను జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా జెండా ఊపి ఎడ్లబండ్ల పోటీలు ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకొని అత్యంత ఆనంద ఉత్సాహాల మధ్య బీర్పూర్ మండల రైతులు ఎడ్లబండ్ల పోటీలతో ఉల్లాసంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్రావు, రాజేందర్ రెడ్డి, రమణారావు, సుమన్, హరీష్, సుధాకర్, కృష్ణ రావు, శ్రీనివాస్, రాజేశం, మహేందర్ సంతోష్ ఆచార్యులు, మరియు వివిధ గ్రామాల గ్రామస్తులు మండల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అర్చకులకు ఉగాది పురస్కారాలు

వేములవాడ, ప్రభాతవార్త.



విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలు ఆలయాల అర్చక స్వాములకు పండిత సన్మానం చేసి, ఉగాది పురస్కారాలు అందజేసింది. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని ఉప ప్రధాన అర్చకులు కటుకూరి వెంకన్న, వేద పారాయణదారు జగన్మోహన్ ఉపాధ్యాయలకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషన్ శ్రీధర్ శాలువాతో సత్కరించి, సన్మానించారు.

## నృసింహుడి ఆశీస్సులతోనే ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి ఆశీస్సులతోనే ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు. ఉగాది పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవస్థానం లో ఆదివారం నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఉగాది పండుగ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో వివిధ కళల్లో నిష్ణాతులైన పలువురికి ఉగాది పురస్కారాలు అందించే కార్యక్రమం చేపట్టగా లక్ష ్మణ్ కుమార్ వారిని సన్మానించి మేమంటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలోని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు, దేవస్థానం అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో ఉగాది వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కొండపలకల గ్రామ కోదండ రామాలయం లో విశ్వా వసు నామ తెలుగు సంవత్సరం ఉగాది వేడుకల సందర్భంగా ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ అర్చకులు నమిలికొండ రఘురామా చార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణకు, అన్ని రాశుల వారి జాతక ఫలాలను చెప్పడమే కాకుండా కవ్వంపల్లి రాశి ఫలాన్ని పంచాంగ ప్రవచకులు వివరించారు. ముందుగా తొలిసారిగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు, ధర్మకర్తలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు ఎమ్మెల్యేకు పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నందగిరి రవీంద్ర చారి, మర్రి ఓదెలు యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్.ఎస్ ఎల్ ఎన్ గౌడ్, ఒగ్గు దామోదర్, తాళ్లపల్లి సంపత్ కుమార్, నాగిశెట్టి రాజయ్య, గడ్డం మార్కండే య, మాడ తిరుపతి రెడ్డి దూలం వీరస్వామి, తోట శ్రీనివాస్, రాములు, వాల అంజుత్ రావు, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గోపగోని బసవగౌడ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, నాంపల్లి తిరుపతి, మీస సత్యనారాయణ, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మడుపు ప్రేమ కుమార్, కొండ్ర సురేష్, రాపాక సుభాష్, తమ్మిశెట్టి రాజేష్,కానిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి రూ. 5 లక్షల నిధుల మంజూరు

**కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు**

**బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి**

**మానకొండూర్,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లలితాపూర్ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధికి ఎంపీ నిధుల ద్వారా రూ. 5 లక్షలు రూపాయలు మంజూరు కాగా అభివృద్ధి పనులకు ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, బిజెపి నేతలు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ.. లలితాపూర్ గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో సిసి ఫ్లోరింగ్, నూతన మండపం నిర్మాణం కోసం కేంద్ర సహాయక మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఎంపీ నిధుల ద్వారా రూ. 5 లక్షలను మం జూరు చేసినట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపా ధ్యక్షులు వేల్పూరెడ్డి రాజేందర్‌రెడ్డి, పోలింగ్ బూత్ అధ్యక్షుడు దాడి శ్రావణ్ , మండల మాజీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, దేవాలయ కమిటీ స భ్యులు మర్రి



లచ్చయ్య, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కాల్వ సాయికుమార్, మండల నాయకులు మార్క సంపత్, నల్లంగి గట్టయ్య, మారం రవి, కోరు కంటి ప్రవీణ్, నాగరాజు, ప్రవీణ్, కుమ్మగళ్ళ సురేష్, బాబు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ గ్రామాలలో ఉగాది పండుగ వేడుకలను మండల ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వెల్ది, మానకొండూర్, గంగిపల్లి, ఊటూర్, పచ్చునూర్, అన్నారం, లింగాపూర్ గ్రామాలలోని దేవాలయాలలో ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. దేవాలయాల్లో పూజారులు నూతన సంవత్సర ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించారు. అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గంగిపల్లి దేవాలయ చైర్మన్ రెడ్డి సంపత్ రెడ్డి, పోలాడి రామారావు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ దేవాలయంలో ఉగాది ఉత్సవాలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

స్థానిక శ్రీ అభయ ఆంజనేయ దేవాలయంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిపారు. అందులో భాగంగా హనుమాన్ చాలీసా పఠనం, కవి సమ్మేళనం, ప్రముఖ వేద పండితులు నంబి చిన్ను స్వామి గారిచే పంచాంగ శ్రవణం, అలరించింది. ఈ నాటి కార్యక్రమం లో ఆలయ అధ్యక్షులు, కార్య వర్గం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నేతలు, మైనారిటీ సోదరులు ఆదివారం పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుక సందర్భంగా ప్రత్యేక పూ జలు చేపట్టారు. రాష్ట్ర ప్రజలను చల్లగా చూడాలని మసీదులో ప్రత్యేక ప్రార్థన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటి చైర్మన్ ఎస్ డి సర్వదిన్ మసీద కమిటి సభ్యులు ఎండి అజీద్ మాయుదిన్,ఎస్ ఎడి సిరాజ్ ఉద్దీన్, సదక్ ఫరీదు అల్లన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి ఇర్ఫాన్, మైనారిటీ నాయకులు అజ్జర్ మహమోదు సజిదు, యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్ర సురేష్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు..

# నన్ను స్థాపించారు.. వదిలేశారు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండలం లోని సుందరగిరి, ఉల్లంపల్లి గ్రామాలను కలుపుటకు, రవాణా సౌకర్యాలను మెరుగుపరచటానికి తారు రోడ్డు సౌకర్యం నిమిత్తం నన్ను ఇక్కడ వేసి వదిలి వేశారు, అప్పటి ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ వేసిన శిలా ఫలకాన్ని నేను. దాదాపు 19 నెలలు గడుస్తున్నా ఈ పనిలో పురోగతి లేదు. ఇప్పటికైనా పాలకులు స్పందించి వెంటనే ఉల్లంపల్లి తారు రోడ్డును పూర్తి చేసి నన్ను చూసి నవ్వుతున్న వారికి తగిన బుద్ది చెప్పాలని కోరుకుంటున్నాను అని తన ఆత్మకథ తానే చెప్పుకుంటుంది ఈ శిలా ఫలకం.

## కరీంనగర్ వార్త

# రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో ఉగాది ఉత్సవాలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ విద్యానగర్లోని రెడ్డి సంక్షేమ సంఘం నూతన భవనంలో ఆదివారం పంచాంగ శ్రవణ కార్యక్రమానికి విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా.వి. నరేందర్ రెడ్డి ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారితో పాల్గొని ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు సుభిక్షంగా ఉండి, సమాజ శ్రేయస్సుకై అనునిత్యం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉగాది నాడు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాలను సాధించే విధంగా ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు అందరికి ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో రజిత రెడ్డి వెన్నం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,చెప్యాల రాజిరెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి, విద్యానగర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా ఉగాది వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**



తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని, ఈ పండుగను చాలా శోభయమానంగా, వేడుకగా కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఒక గొప్ప సాంప్రదాయమని అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించారు. ముఖ్యంగా ప్రజలు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. గొప్ప విశిష్టత, ప్రత్యేకత కలిగినటువంటి ఈ పండుగ జీవితాల్లో నూతన వెలుగు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమాన్ని గోదావరిఖనిలోని సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు మాతంగి రేణుక నివాసంలో బిజెపి నాయకులు వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పెద్దపల్లి రవీందర్, పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్, అడ్డూరి రాజేష్, మంద శ్రీనివాస్, నాయకులు కుమ్మరి మల్లేష్, వైనాల రాజయ్య పాల్గొన్నారు.

# కుల గణన కై బిసి ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ బిసి బిల్ ను పార్లమెంట్ లో ఆమోదించి, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో బిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఏప్రిల్ 1వ తేది నుంచి హుజురాబాద్ లో బిసి ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్లు బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట రిలే దీక్షల పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నుముకగా ఉండి ఉత్పత్తి, శ్రామికవర్గాలుగా ఈ దేశాన్ని నడిపిస్తున్న బిసి వర్గాలు నేటికి వెనుకబడిన వర్గాలుగానే మిగిలి ఉన్నారని అన్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో నష్టపోతున్నారని, జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న బిసిలకు అన్ని హక్కులు హరించబడుతున్నాయని అన్నారు. ఇప్పటి వరకు బిసి లు బానిసలుగా మార్చబడ్డారని, విముక్తి చేయడానికి దేశవ్యాప్త స్వతంత్ర పోరాటాన్ని చేయాల్సిన పరిస్థితులు ఎదురైనాయని, బిసి ల విముక్తి కోసం బిసి ఆజాది పోరాటం చేస్తున్నామని అన్నారు. 1931 వరకు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన లెక్కలు కులాల వారిగా లెక్కలు చేసి హక్కులను పంచిందని, కానీ స్వతంత్ర భారతదేశంలో బిసి ల హక్కులు హరించబడి ఉన్నాయని, బిసి లకు హక్కులు కావాలంటే మొదట లెక్కలు కావాలని, లెక్కలు లేని సాకు వల్ల కోర్టులు బిసి ల హక్కులకు అడ్డుపడుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కానీ ప్రభుత్వం తమ కుర్చీలు కాపాడుకోవడానికి బిసి లను మోసం చేస్తుందని అన్నారు. బిసి ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ నేత దేశవ్యాప్త ఉద్యమంతో కులగణన సాధించేందుకు గత 15 రోజులుగా ఢిల్లీలో అన్ని రాజకీయాల పార్టీల కార్యాలయాల్లో నాయకులను, పార్లమెంటు సభ్యులను కలుస్తూ కుల గణన కోసం ఒప్పిస్తున్నారని, ఏప్రిల్ ఒకటి వరకు స్పష్టత ఇవ్వని పక్షంలో ఆమరణ దీక్షకు దిగుతామని ప్రకటించారని, ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల ప్రాణాలకు తెగించి బిసిల కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ నేతకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త పోరాటాన్ని చేయబోతున్నామని, ఏప్రిల్ ఒకటి నుంచి హుజురాబాద్ లో నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాజు, జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణ రావు, గాజవెల్లి మనోహర్, ఇప్పకాయల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రచయిత పుల్లాచారికి ఘన సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, నాటక రచయిత, నంది అవార్డు గ్రహీత రావుల పుల్లాచారిని ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పలువురు పుర ప్రముఖులు సన్మానించారు. ఇటీవల ప్రపంచ నాటక దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో పుల్లాచారిని ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. హుజురాబాద్ పేరు, ప్రఖ్యాతులు రాష్ట్రవ్యాప్తంగా నిలిచే విధంగా చేసిన పుల్లాచారి ని కొనియాడారు. నాటక రంగానికి సేవ చేస్తున్న ఆయనకు మరిన్ని అవార్డులు, సత్కారాలు లభించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, భీమగోని సురేష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నం, కళాకారుడు బండ కిషన్, ప్రభాకర్, కొలిపాక సారయ్య, రామ్ శంకర్ గౌడ్, శివ దయాల్ సింగ్, సాదుల రవీందర్, న్యాయవాది కొత్తూరి రమేష్, డాక్టర్ శేఖర్, రవి, సారయ్య, మల్లయ్య, డిష్ రమేష్, రమణాచారి, సాంబశివరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బేతిగల్ లో బేతిగల్ జాతర పాట విడుదల

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గ్రామ దేవతలతో పాటు బొడ్రాయి వేడుకలు విజయ వంతంగా పూర్తి కావడంతో అదే గ్రామానికి చెందిన అమ్మ ప్రొడక్షన్ దర్శకుడు జి.ఎస్ గౌతం కృష్ణ బొడ్రాయి పండుగ సందర్భంగా బేతిగల్ జాతర పాట అందించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆ గ్రామ శివాలయంలో అదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చొప్పరి తిరుపతి గ్రామస్థులతో సమక్షంలో పాట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి తో పాటు గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన దర్శకుడు గ్రామంలో జరిగిన పండుగను ఒక్క పాటలో చూపించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ ఆయ్యా గారు, నర్సింహచార్యులు, వేణు అయ్యగారు, నవీన్ శర్మ, సీనియర్ జర్నలిస్ట్ పాపారావు, మాజీ సర్పంచులు సారయ్య, సంపత్ రావు, శ్రీధర్ రావు, శ్రీనివాస్ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉగాది పండుగ వేడుకలు శాస్త్రోత్కంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం జరిపారు. నూతన విశ్వావసు సంవత్సరంలో జరిగే విషయాలను మంచి, చెడులను వివరించారు. ఈ సందర్భంగా పలువురికి ఆదాయ, వ్యాయాలను, రాజ పూజితాలను, జాతకాలను చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుపతి, మండల అధ్యక్షులు కిరణ్, సొల్లు బాబు, కొలిపాక శంకర్, రామ్ శంకర్ గౌడ్, మిడిదొడ్డి రాజు, మార్కెట్ డైరెక్టర్ బండారి సదానందం, గంట కిరణ్ రెడ్డి, మిడిదొడ్డి శ్రీనివాస్, చందమల్ల బాబు, వేముల పుష్పలత, సొల్లు సునీత తదితరులు పాల్గొన్నారు.




## తుమ్మనపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో ప్రజలు ఆదివారం భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాలను జరుపుకున్నారు. బోనాల సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలను తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా పోచమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను, గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

### మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర రావు,

### ఏఎంసి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర రావు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. మున్సిపల్ పరిధిలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం సాయంత్రం ముస్లిం సోదరుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సోదరులు భక్తిశ్రద్ధలతో 30 రోజులు పాటు ఉపవాస దీక్ష చేయడం అభినందనీయమని ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసే సంక్షేమ పథకాలలో ముస్లిం మైనార్టీ సోదరులకు తగిన ప్రాధాన్యత ఉంటదని రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట తహశీల్దార్ గట్ల రమేష్ బాబు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ధర్మారం సింగిల్ విండో చైర్మన్ కటంగురి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి జాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో పంచాంగ శ్రవణం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ విశ్వావసు ఉగాది తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకొని ప్రముఖ వేద పండితుడు జగదీశ్వర శర్మ రాబడి, వ్యయాలపై అదే విధంగా పోతిరెడ్డిపల్లి రామాలయంలో, చల్లూరు వేణుగోపాల స్వామి ఆలయంలో, బేతిగల్ గ్రామంలో వేణు , శ్రీధర్ శర్మ తో అన్ని గ్రామాల్లో పూజారులు, పండితులు శ్రవణ పంచాంగం ఆయా గ్రామలవాసులకు చదివి వినిపించారు.

# ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:







విశ్వావాసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు గోదావరిఖనిలో ఘనంగా జరిగాయి. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో ఉగాది పర్వదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, హిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ హాజరై ఉగాది పచ్చడి పంపిణీ చేవారు. ఈ సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలోని హిందూ బంధువులందరికీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్, జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, మోడెం సురేందర్, నేరేడుకొమ్మ వెంకటస్వామి, పొన్నం అంజయ్య గౌడ్, బండ సమ్మన్న, మునగాల సంపత్, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, మునుకుంట్ల శ్రీనివాస్, కొండపర్తి లింగన్న, రావుల శ్రీనివాస్, దిగంబర్, అరవింద్, మోహన్, శ్రీనివాస్, అడిగొప్పుల రాజు, తిరుపతి, వొల్లాల సురేష్, సంజయ్ కుమార్, కిషోర్, బాలు,!! వివిధ పార్టీల నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, బల్మూరి అమరేందర్ రావు, కాశిపేట శివాజీ, రాజ్‌కుమార్, వెంకటేష్, రవీందర్ తదితరులున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, ఆయన సతీమణి మనాలీ ఠాగూర్ హాజరు కాగా, వారి చేతుల మీదుగా ఉగాది పచ్చడి, బచ్చాలను పంపిణీ చేశారు. అదేవిధంగా దీటి బాలరాజు ఆత్మీయ సోదరుడు కొంకటి పోశం జ్ఞాపకార్థం ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి రమేష్, ఉల్లంగుల రమేష్, మోహిద్ సన్నీ, చెరుకు బుచ్చిరెడ్డి, కొంకటి ప్రవీణ్, కుక్కల రాజయ్య, జనగామ శ్రీనివాస్, కొలిపాక వీరస్వామి, కృష్ణ తదితరులున్నారు. విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదిన వేడుకలను పురస్కరించుకొని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో హిందు వాహిని ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. హిందూ వాహిని జిల్లా సంయోజక్ రాగం శ్రీధర్ చేతుల మీదుగా ఉగాది పచ్చడి అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు మందపల్లి ప్రశాంత్, ఓర్స్ రమేష్, నరేష్, మిన్ను, ఆదర్శ్, లడ్డూ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం గొప్ప విషయం

### బిజెపి జాతీయ ఎస్సీ మోర్చా నాయకులు ఎస్.కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలతో నేరుగా మాట్లాడుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రజలను భాగస్వామ్యం చేయడం ఎంతో గొప్ప విషయమని బిజెపి జాతీయ ఎస్సీ మోర్చా నాయకులు ఎస్.కుమార్, బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. బిజెపి జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో బిజెపి నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, బిజెపి నాయకులు కొమురవెల్లి విశ్వనాథ్, రాదండి శ్రీనాథ్, గొడుగు సమ్మయ్య, ఇట్యాల శ్రీనివాస్, గుండబోయిన సంతోష్, గుండబోయిన అజయ్, భాష బోయిన సంతోష్, భువనగిరి మోహన్, పృథ్వీరాజ్, గుండబోయిన సంతోష్, అందే రాజ్ కుమార్, మామిడి వీరేశం, బండారి శ్యామ్, సంబోజు సురేష్, ఉపేందర్, చుక్కలా హరీష్, రేడియం శ్రీనివాస్,



గుండబోయిన వెంకటేష్, రాదండి శ్రీకాంత్, గుండబోయిన మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో వచ్చే అనారోగ్య సమస్యల నివారణపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి ఆదేశాలతో జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పిలు ఎండ కాలంలో వచ్చే అనారోగ్య సమస్యలు, వడదెబ్బ నివారణపై శనివారం వివిధ గ్రామాలలో ప్రజలకు ఆదివారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వడదెబ్బ ముఖ్యంగా పిల్లల్లో, వృద్ధుల్లో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారిని ఎండలోకి వెళ్ళనీయ కూడదని, పిల్లలు ఇంట్లోనే ఆడుకునే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ విధంగా జాగ్రత్తలు తీసుకొని ప్రజలు వడదెబ్బ బారీన పడకుండా ఉండాలని కోరారు.

## శివకేశవ ఆలయాల్లో పోటెత్తిన భక్తజనం

### -అంబరాన్ని అంటిన ఉగాధి పండుగ సంబరాలు

నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాధి పర్వదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుగగా మండలంలోని ఆయా శివాలయాలు కేశవాలయాల్లో వేకువ జామునుండే దర్శనానికి భక్తులు పోటెత్తడంతో దేవాలయాలు మహారంజకంగా మారాయి. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో వేకువజామునుండే సుప్రభతాత సేవ తోరణ బంధం, దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసి అనంతరం ప్రసాదవితరణతో పాటు ఉగాధి పచ్చడిని భక్తులకు అందజేశారు. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేయడంతో పాటు భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేసి భక్తుల చేతనే ఉగాధి పచ్చడిని ఏర్పాటు చేయించారు. తోరణబంధము, ఆంజనేయస్వామి పతాకావిష్కరణ కార్యక్రమం చేపట్టి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి దుర్మరణం

చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనిలో ఆదివారం నెలకొంది. ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకొని పనులు పూర్తికాగానే కాలనికి చెందిన అరకాల సాంబయ్య(35) అనే వ్యక్తి స్నానం పూర్తి చేసి ఇంట్లోకి వచ్చాడన్నారు. ఆరు బయట తీగపై బట్టలు ఆరేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు

# పెద్దపల్లి వార్త

## రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఎఐటియుసి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కళాశాలలో పని చేసే కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఎఐటియుసి రామగుండం నగర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్‌లు వినతి పత్రాన్ని సమర్పించారు. మెడికల్ కాలేజీలో పని చేసే సెక్యూరిటీ, శానిటేషన్, స్కావెంజర్ కాంట్రాక్టు కార్మికులకు ఎక్లెన్ సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టర్ తరుణ్ జీవో ప్రకారం జీతాలు ఇవ్వకుండా శ్రమ, ఆర్థిక దోపిడీ చేస్తూ కార్మికుల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, కాంట్రాక్టర్‌పై జిల్లా కలెక్టర్ ద్వారా విచారణ జరిపించి, లేబర్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు ఇప్పించి, నెలకు నాలుగు సెలవులు, పండుగ అడ్వాన్స్ బోనస్‌తోపాటు ప్లేడేలు చేస్తే కనీసం రెస్ట్ ఇవ్వడం, కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వం ద్వారా ఒక్క అధికారిని నియమించి, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు.

## కుమ్మరికుంటలో ఘనంగా గోమాత పూజ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ఆదివారం రోజున నూతన తెలుగు సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా గోమాత పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గోసేవ ప్రముక్ మంద మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద మల్లేశం మాట్లాడుతూ గోమాత ను ప్రతి ఒక్కరూ పూజించాలని అన్నారు. ఉగాది పండుగ ప్రత్యేకత గురించి గ్రామ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తమ్మనవేణి మధుకర్, దిడ్డి శంకరయ్య, ఠాకూర్ కిషన్ సింగ్, ఠాకూర్ సత్య సింగ్, కొత్త మణికంత, కొంకటి వెంకట్, కొత్త వేణు తదితరులు పాల్గొన్నారు.

## శివకేశవ ఆలయాల్లో పోటెత్తిన భక్తజనం

నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాధి పర్వదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుగగా మండలంలోని ఆయా శివాలయాలు కేశవాలయాల్లో వేకువ జామునుండే దర్శనానికి భక్తులు పోటెత్తడంతో దేవాలయాలు మహారంజకంగా మారాయి. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో వేకువజామునుండే సుప్రభతాత సేవ తోరణ బంధం, దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసి అనంతరం ప్రసాదవితరణతో పాటు ఉగాధి పచ్చడిని భక్తులకు అందజేశారు.

# పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,
చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉగాది సందర్భంగా సాయంత్రం నిర్వహించిన పంచాంగ శ్రవణంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భాష్యం నవీన్ కుమార్ సింహాచలం జగన్మోహన్ స్వామి పంచాంగ శ్రవణాన్ని వినిపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగణంలో మరుగుదొడ్లు కావాలని కోరగా తక్షణమే నిర్మిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ పురం రాజేశం మునగాల సుధాకర్ గుర్రం రాజేందర్‌రెడ్డి కనమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ కట్టెకోళ్ల లక్ష్మణ్ ఆకుల సతీష్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు





## ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



**చొప్పదండి ప్రభాతవార్త,** పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యమును జ్ఞాన సరస్వతి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించారు ఉగాది సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమారులు ఆశీర్వచ నాలను అందజేసి పట్టు వస్త్రాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గుర్రం నీరజ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందునాయకులు పెరుమండ్లగంగయ్య గౌడ్ మునగాల సుధాకర్ గౌడ్ పురం రాజేశం ముద్దం తిరుపతి గౌడ్ మద్దసాని రంగన్న ఆకుల సతీష్ గుర్రం రాజేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు గుర్రం ఆనంద్ రెడ్డి పుల్యాల లక్ష్మారెడ్డి తిప్పర్తి శ్రీనివాస్ కురుమచలం రత్నాకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు

చొప్పదండి; ప్రభాతవార్త,



వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె. నాగరాజు అన్నారు. ఆదివారం చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పట్టణానికి చెందిన ఎస్బిఐ బ్యాంక్ క్లర్క్ పిట్టల అనూష తన తండ్రి లచ్చయ్య, నానమ్మ తాతయ్య వెంకటయ్య లక్ష్మి ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర గ్రామాల నుండి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల పిట్టల అనూష ని అభినందించారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఎస్బిఐ బ్యాంక్ క్లర్క్ కల్పన, అనుష కుటుంబ సభ్యులు రాజలక్ష్మి కృ, మధు, రాజు, నాగరాజు, కొలిమికుంట మాజీ సర్పంచ్ మల్లేశం, పెద్దెల్లి శ్రీను,ప్రజలు ఉన్నారు.

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి ప్రభాతవార్త, పేదల కడుపులు నింపేందుకే రాష్ట్ర సర్కార్ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణం లోని పౌరసరఫరాల దుకాణం 72లో సన్నబియాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినలేక ఇబ్బందులు పడ్డారని నిరుపేదల కష్టాలు రేవంత్ రెడ్డికి తెలుసా అని అందుకే అర్హులైన వారికి ఇంటింటికి సన్నబియాన్ని అందిస్తున్నారని తెలిపారు ప్రజలు కడుపునిండా తిని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా నాయకులు గుర్రం రమేష్ గౌడ్ మునిగాల సుధాకర్ గౌడ్ ముద్దం తిరుపతి గౌడ్ కదారి శంకర్ మావురం రాములు షాప్ నిర్వాహకులు ఎస్సీ సెల్ నాయకులు కల్లపల్లి అజయ్ బాబు పాలూరి ప్రసాద్ తెలుగు రాజేందర్ చుక్కల లక్ష్మణ్ పోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు



## కొండగట్టు అంజన్న ఆలయంలో పంచాంగ శ్రవణం



**మల్యాల, ప్రభాత వార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉగాది పురస్కరించుకొని శ్రీ విశ్వ వసు సంవత్సర వేడుకలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో నూతన సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు, కార్యక్రమ లో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు, అంతేకాకుండా ఆలయంలో 36 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు, కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్‌రావు తో పాటు అర్చకులు ఆలయ అధికారులు పాల్గొన్నారు

## ఆలయాలలో పంచాంగం శ్రవణాలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని పలు ఆలయాలలో ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయాల అర్చకులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు ఈ మేరకు పట్టణంలోని జ్ఞాన సరస్వతి శివ కేశవాలయం శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం సాయిబాబా ఆలయం హనుమాన్ ఆలయం మార్కండేయ ఆలయం తదితర దేవాలయాలలో పంచాంగ శ్రవణాన్ని ఆలయ అర్చకులు వినిపించారు భక్తులు ప్రజలు ఆసక్తిగా పంచాంగ శ్రవణాలను తిలకించారు ఈ కార్యక్రమంలో మణికంఠ ఆలయ అధ్యక్షులు బుడిగ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ సభ్యులు బొడిగ వెంకన్న ఎలిగేటి రాములు గొల్లపల్లి శ్రావణ్ కుమార్ నల్లమోతు రామకృష్ణ కత్తి రమేష్ వెల్మ విజయేందర్ పూసాల భూమేష్ దండే లింగయ్య పిట్టల సత్యం అలుగ లక్ష్మీనారాయణ పిట్టల మల్లేశం వడ్లకొండ శ్రీనివాస్ తాటిపల్లి ఆఫీస్ శెట్టిపల్లి కిషన్ జాగిరి రాజు కిరణ్ దూసరము గుర్రం హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## టాయిలెట్లు నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం లో టాయిలెట్లను అతి తొందరలోనే నిర్మిస్తానని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ కమిటీ జ్ఞానసరస్వతి సేవాదళ్ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడంతో ఆయన తక్షణమే స్పందించారు నెల రోజుల్లోపు నిర్మిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్ర కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ విశ్వ వసు సంవత్సర సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి శ్రీ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు,

# బిజెపి కార్యాలయంలో ఉగాది పర్వదిన వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం ఉగాది పర్వదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆరాధ్యుల మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్‌తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ విశ్వావసు ఉగాది నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో భారత దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. 2029 ఎన్నికల్లో అత్యధిక సీట్లు బిజెపి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఉగాది సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు శ్రీధర్, బిజెపి నాయకులు రేగుల రాజు, రాధిక, కార్యకర్తలు తదితరులున్నారు.



# బిసి చట్టాన్ని ఆమోదింపజేసి షెడ్యూల్ 9లో చేర్చాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



కేంద్రంలోని మోడీ సర్కారుకు బిసిలపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో బిసి చట్టాన్ని ఆమోదింపజేసి షెడ్యూల్ 9లో చేర్చాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం వేములవాడ పట్టణంలో ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో నిర్వహించే బిసిల పోరు గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే బిసిల సంక్షేమం కోసం కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన నిర్వహించి, రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్ల పెంపుపై ముందడుగు వేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన ద్వారా బిసిల జనాభా 56.37శాతం ఉందని లెక్క తేల్చడం జరిగిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా దేశ సంపద అన్ని వర్గాల ప్రజలకు అందాలని దృఢ సంకల్పంతో రాహుల్ గాంధీ జోడో యాత్ర నిర్వహించారని, ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ల పెంపు బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదం తెలపడం జరిగిందని, ఇలాంటి చారిత్రాత్మక సమయంలో అందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిసిల లెక్క తీయదు రాష్ట్రాలు చేసిన లెక్కలకు ఆమోదం తెలపదని అన్నారు. బిసి చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదింపజేసి, తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని, దీని కోసం ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బిసిల పోరు గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వేములవాడ బిజెపి పార్టీలో పంచాంగ శ్రవణం

**-మహిళా మణులకు ఉగాది పురస్కారాలు**

**-పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కు చిరు సత్కారం**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





బిజెపి పార్టీ ఆఫీసులో ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో పంచాంగం శ్రవణం మరియు ఉగాది పురస్కారాలు ఆదివారం మహిళా మణులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ను ఘనంగా సత్కరించడం జరిగింది. మరియు పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు డాక్టర్ రాపల్లి శ్రీధర్ వేములవాడ పట్టణ ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ తీపి చేదు ల కలయిక షడ్రుచుల గుర్తుగా ఉగాది వేడుకలు జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ శుభాకాంక్షలు ఉగాది ప్రకృతి లో మార్పుతో కూడుకున్న నూతన సంవత్సరం వేములవాడ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని అందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకున్నారు. అనంతరం మోదీ గారి మన్ కి బాత్ కార్యక్రమం లోపార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్ రాజకుమార్, శ్రీకాంత్,, సంటి మహేష్,,హన్మండ్లు, గుడిసె మనోజ్, బోనాల శివ, శేఖర్ బండ మల్లేశం, వైభవ్ బాల రాజు డాక్టర్ రవీందం,ఆర్ఎంపి వెంకన్న మల్లేశం యాదవ్,ఖర్గం శ్రీనివాస్ అన్నం నరసయ్య, చిక్కుడు మల్లేశం, లక్ష్మీ మ్రరాజాం, మరియు కార్యకర్తలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చందుర్తి మండలంలోని ఆలయాల్లో పంచాంగ శ్రవణం

చందుర్తి మార్చి 30 ప్రభాతవార్త:



విశ్వా వసు నామ ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం లో పలు ఆలయాల్లో ఆదివారం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించారు. మండలంలో హనుమాన్ ఆల యాల్లో పంచాంగ శ్రవణాన్ని వినిపించారు, నూతన సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి పంచాంగ శ్రవణం అనంతరం భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం ఆలయాల్లో భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

# చందుర్తి మండల కేంద్రంలో ఘనంగా ఉగాది వేడుకలు

చందుర్తి మార్చి 30 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో విశ్వ వసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి, స్థానిక మహాలక్ష్మి ఆలయంలో అర్చకులు పవన్ శర్మ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు, ప్రతి సంవత్సరం మహాలక్ష్మి ఆలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు, నూతన సంవత్సరంలో జరిగే కార్యక్రమాలు, రాశులు తదితర వాటిని వివరించారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, సిర్రం తిరుపతి, పులి సత్యం గౌడ్, లింగాల మల్లయ్య, కత్తి తిరుపతి గౌడ్, గోట్టే ప్రభాకర్, జగన్, రవి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

కోనరావుపేట, ప్రభాతవార్త.



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని ధర్మారం గ్రామంలో 5లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్‌కర్ బాలాజీ, ప్రధాన కార్యదర్శి సురేష్, బూత్ అధ్యక్షులు తిరుపతి, విజయ్, సీనియర్ నాయకులు దేవరాజు, రాములు, రవి, మహిళా మోర్చ అధ్యక్షురాలు జయశ్రీ రవీందర్, గంగన్న, అభిషేక్ బాబు, సాయి, తిరుపతి, మనోజ్ తదితరులున్నారు.

## వాలీబాల్ కిట్ అందజేత

కోనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని యూత్‌కు యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నాగండ్ల భూమేష్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో పోకుండా సన్మార్గంలో నడిచేందుకు వారు క్రీడల వైపు మొగ్గు చూపేందుకు ఈ కిట్‌ను అందజేసినట్లు, క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం పెంపొందుతుందని, యువత క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్ర రవి, ఇద్దగిరి నరేష్, లంబ తిరుపతి, మహేష్, మధు తదితరులున్నారు.

## కేంద్ర మంత్రిని సత్కరించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్

వేములవాడ, ప్రభాతవార్త.



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని ఉగాది పర్వదినం ఆదివారం రోజున కరీంనగర్‌లోని ఆయన నివాసంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు. మల్లికార్జున్ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రతీ ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని బిజెపి నాయకులు, కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని కలిగించాలని మంత్రి కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ తదితరులున్నారు.

# ఖమ్మంపల్లి శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం

**- 24 గంటలపాటు పారాయణం**

**కొనసాగించిన హనుమాన్ మాలాధారణ స్వాములు**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు**

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ మాలాధారణ స్వాములతోపాటు భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం నుంచి మొదలు 24గంటల పాటు ఈ హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగించారు. ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు, హనుమాన్ మాలాధారణ స్వాములు, భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. లోక కల్యాణార్థం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వ హించనట్లు నిర్వహకులు తెలి పారు. ప్రజలు సుఖ సంతో షాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా వేడుకున్నారు. ఏప్రిల్ 6న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు.

## ముత్తారంలో ఘనంగా సాగు బాట

విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలంలో ఆదివారం అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం రైతులు, ఇతర వ్యాపారస్తులు వారి వారి పనిముట్లతో సాగు బాట కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులు తెల్లవారుజామున లేచి ఎద్దులు, నాగలి, పనిముట్లను అలంకరించుకొని పొలాలు దున్నె కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు పాడి పంటలు సమృద్ధిగా పండి, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.

మంథని వార్త

## లక్కారం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులచే పంచాంగ శ్రవణాన్ని చేపట్టారు. ఆయన వెంట సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతా రాముల కళ్యాణ మహోత్సవం కమిటీ చైర్మన్‌గా అవుల తిరుపతి యాదవ్

ఎండపల్లి ,ప్రభాతవార్త:



మండలంలోని ఉండేడ గ్రామంలో త్వరలో జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో శ్రీ సీతా రాముల కళ్యాణ కమిటీ ని గ్రామస్తుల సమక్షంలో 18 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈ కమిటీకి నూతన చైర్మన్ గా ఆవుల తిరుపతి యాదవ్ ఎన్నిక కావడం జరిగింది, అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ప్రశాంత్ శాస్త్రి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, త్వరలో జరగనున్న సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ప్రజల సహకారంతో భక్తుల సమక్షంలో కనీవినీ ఎరుగని రీతిలో జరపడానికి సిద్ధంగా ఉన్నామని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని సందర్భంగా వారు కోరారు, నా ఎన్నిక పట్ల సహకరించిన గ్రామస్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో మజీద్ ఆవరణలో ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని తెలిపారు. ఇఫ్తార్ విందులు ఆత్మీయ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, రంజాన్ పవిత్ర మాసం సమాజంలో ఒకరినొకరు గౌరవించుకునే స్ఫూర్తిని సహనం సహాయ సహకారాలను పెంపొందించే గొప్ప సమయము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ సర్పంచులు పుప్పాల నాగార్జున రావు గోన శ్యామ్ జక్క రవీందర్ ముస్లిం సోదరులుతదితరులపాల్గొన్నారు.

## మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**-అధిక సంఖ్యలో వాహన పూజలు**

**-సాంప్రదాయ పద్ధతిలో ఆలయానికి మేకపోతుల రకాలు**

ఓదెల ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు ఆదివారం ఉగాది పండుగ పర్వద్నిన సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు పోటెత్తారు ఉగాది పండుగ సందర్భంగా ఆలయానికి విఐపి ల దర్శనం ఈ సందర్భంగా పోత్కుపల్లి ఎస్సై దీకొండ రమేష్ సతి సమేతంగా చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు అలాగే పోలీస్ సిబ్బంది స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఉగాది పండుగ పర్వదినాన వివిధ ప్రాంతాల నుండి ఆలయానికి అధిక సంఖ్యలో వాహనాలు తీసుకువచ్చి వాహనాలకు పూజలు నిర్వహించారు అదేవిధంగా ఉగాది పండుగ సందర్భంగా ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన యాదవ కులస్తుల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరముల నుండి ఆనవాయితీగా వస్తున్న మేకపోతుల రథం తో వచ్చిస్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు అదేవిధంగా యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ మల్లికార్జున స్వామి కి చల్లా పెరుగు తీసుకువచ్చి భక్తులకు పంచిపెట్టారు ఆలయంలో ఉగాది పండగ సందర్భంగా పంచాంగ శ్రవణం ఆలయ ఈవో బి సదయ్య జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి ఆలయానికి వచ్చిన భక్తుల సమక్షంలో ప్రధాన అర్చకులు డి వీరభద్రయ్య, భవాని లు వివిధ పేర్ల మీద పంచాంగంలో వివిధ రాశి ఫలాల గురించి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు

## గ్రూప్ I ఫలితాల్లో గోపి కృష్ణకు 70 ర్యాంకు

**చిట్యాల, మార్చి 30 ప్రభాతవార్త :**

మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన వెల్ది గోపికృష్ణ గ్రూపు 1 లో రాష్ట్రస్థాయిలో 70 ర్యాంకు సాధించి, గ్రామా నికి వన్నెతెచ్చాడు. వెల్ది విజయ లక్ష్మి ్ర, నాగేశ్వరరావు దంపతుల పెద్ద కుమారుడైన గోపికృష్ణ గ్రూప్ 1 కు ప్రిపేర్ అయ్యాడు. ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాల్లో రాష్ట్రస్థాయి 70 వ ర్యాంకు సాధించాడు. ఈ మేరకు ఆదివారం తన స్నేహితులు, కుటుంబ సభ్యు లు గాజర్ల అశోక్, శాఖమూరి రవి, అందే కుమార్, గోపికృష్ణ ను కలిసి శాలువాలతో సన్మానించారు. ఇదిలా ఉండగా సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు గ్రామస్తులు గోపికృష్ణను అభినందించారు.

## హనుమాన్ దేవాలయంలో పంచాంగ శ్రవణం

కొనరావుపేట, ప్రభాతవార్త.



విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కొనరావుపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, పంచాంగ శ్రవణం విన్నారు.

## ఎల్కలపల్లి గేట్ వద్ద ఉగాది వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఎల్కలపల్లి గేట్ వద్ద విశ్వా వసు నామ ఉగాది పర్వదిన వేడుకలను కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, భక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల కృష్ణస్వామి, చెలగాని రవీందర్, దెబ్బడ మల్లేష్, ఆడేపు రాజేష్, సందవేణి శ్రీనివాస్, రాజేశ్వర రావు, శ్యామ్, సత్యనారాయణ పటేల్, ౘటెలర్ రాజయ్య, మహమ్మద్ గౌస్ తదితరులున్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జారుకున్నారు. హిందూ నూతన సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజలు ఆలయాలకు వెళ్ళి దైవ దర్శనం చేసుకున్నారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రాజెక్టులు నీటితో కళకళలాడాలని, పంటలు బాగా పండాలని, రైతులు క్షేమం గా ఉండాలని కోరుకున్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం, వైశ్య భవన్ లో చిలువకోడూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలలో అర్చకులు సత్యనారాయణ చార్యులు, నవీన్ శర్మ, కృష్ణ పంతులు పంచాంగ శ్రవణం చేశారు. సంవత్సరకాలం పాటు జరిగే మంచి చెడులు లాభనష్టాల గురించి తెలియపరిచారు. ఆలయానికి వచ్చిన భక్తులకు షడ్రుచులతో తయారు చేసిన పచ్చడి, భూరేలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో చిల్వకోడూర్ ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు సింగారపు కొమురయ్య, రామాలయం ధర్మకర్త అనంతుల భూమయ్య, వైశ్య సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా సబ్బు కేశవ్

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని గొడిశెలపేట గ్రామంలో ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకుని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధి గురించి చర్చించిన అనంతరం నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా సబ్బు కేశవ్, ఉపాధ్యక్షులు గా ఆల్క ప్రభాకర్, కోశాధికారిగా మెరుగు మహేందర్, కార్యవర్గ సభ్యులుగా కందాల సత్తిరెడ్డి, ఆగుల సతయ్య, గోపు రాకేష్, జంగ అంజి, సంద జనార్ధన్, బద్రి చెంద్రయ్య, గర్షకుర్తి శ్రీనివాస్, అరికిల్ల మహేందర్, మెతుకు రవి, బద్దపురి హరీష్, గంగాధరి రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు, కమిటీ సభ్యుల సహకారంతో ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు, అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు సబ్బు కేశవ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి, మాజీ ఎంపీటీసీ ముస్కు కవిత దేవేందర్ రెడ్డి, యాదవ



సంఘం మండల అధ్యక్షుడు అల్లే వెంకటేష్ యాదవ్, సంద కన్నయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో పంచాంగ శ్రవణం

ధర్మపురి ప్రభాతవార్త:



ఉగాది పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళావేదికపై ఆదివారం సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను వేదికపై ఆసీనులను చేయగా, అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధర్మపురి కి చెందిన జ్యోతిష్యులు బుగ్గారపు రాజేంద్రప్రసాద్ నూతన పంచాంగాన్ని పాటించగా కార్యక్రమానికి హాజరైన స్థానికులు పంచాంగ శ్రవణాన్ని గావించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ వివిధ రాశుల వారి ఫలాలను చదివి వినిపించారు. కార్యక్రమం అనంతరం భక్తులు స్వామి వార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరావు పల్లెలో పంచాంగ శ్రావణి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఉగాది పండుగను పురస్కరించుకొని మండలంలోని నారాయణరావు పల్లె లో మాజీ సర్పంచ్ మొలుగూరి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గ్రామ ప్రజలకు పంచాంగ శ్రవణం చెప్పారు . గ్రామ ప్రజలకు మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం

గొల్లపల్లి ప్రభాతవార్త :



సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని వెనుగుమట్ల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు అన్నారు. గోల్లపల్లి మండలంలోని వెనుగుమట్లలో పద్మశాలి సంఘంలో షడ్రుచుల పచ్చడిని పంపిణీ చేశారు. సంఘ సమావేశం నిర్వహించారు అనంతరం సంఘ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెద్దూరు సత్తయ్య, ఉపాధ్యక్షుడు గౌరీ లక్ష్మీపతి, కోశాధికారి దోమల గంగాధర్, కార్యదర్శి మార్త లవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి దోమల ఆనంద్, కట్టెకోల దోమల లచ్చయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఆకులతండవాసి బొయిని రాకేష్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వెళ్లి బోయిని రాకేష్ ప్రార్ధివ దేహాన్ని చూసి శోకతప్త హృదయాలతో డా. గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కంటతడి పెట్టుకున్నారు. అనంతరం రాకేష్ ప్రార్ధివ దేహానికి పూలమాల వేసి ఘన నివళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు తునుగుల అంబేడ్కర్, బిజెపి వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్‌రెడ్డి, దుంకదువ్వ రంజిత్, సోషల్‌మీడియా ఇంచార్జి కేసరి సాంబరాజు, యువ మోర్చ జిల్లా నాయకులు కొంకిస విగ్నేష్‌గౌడ్, జులూరు మనీష్‌గౌడ్, రూరల్ మండల నాయకులు తాళ్లపెల్లి రాము, బట్టు మదన్, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



## మాట నిలుపుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

### సిసి రోడ్డు పనులు ప్రారంభించిన శైలేందర్ రెడ్డి

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొండాపూర్ గ్రామంలో, పాఠశాల సమీపం నుండి శివాలయం వరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుండి ,సిసి రోడ్డు పనులు పీసీసీ కార్యవర్గ సభ్యులు ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఆ లక్ష్మీ నరసింహ స్వామీ నీ తలుచుకొని కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వార సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు, కాగా గ్రామంలో ఇటీవల నిర్వహించిన లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా విచ్చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీసీ రోడ్డుకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే, అలా మాట ఇవ్వడం ఇలా వెంటనే సిసి రోడ్డు పనులు ప్రారంభించి, మాట నిలుపుకోవడం పట్ల ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు .

## దేవాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి ప్రభాతవార్త:





ఉగాది పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో దేవాలయంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తుల సందడి కనిపించింది. స్వామివార్లను దర్శించుకున్న భక్తులు పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.

# ఆలయాలలో.. భక్తి శ్రద్ధలతో పంచాగ శ్రవణాలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** ఉగాది పర్వదినం సందర్భంగా హుజురాబాద్





నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలోని ప్రధాన దేవాలయాలలో ఆదివారం భక్తులు ఎక్కడ చూసిన తండోపతండాలుగా ఆలయాలకు వచ్చి, దేవాలయాలలో వారి ఇష్టదేవతలను దర్శించు కున్నారు. హుజురాబాద్ పట్టణంలోని కెసి కెనాల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, సింగాపూర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, సీతారామచంద్రస్వామి ఆలయం, శివాలయాలలో భక్తులు దర్శించుకోగా, జమ్మికుంటలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం, సీతారామచంద్రస్వామి, శ్రీ విశ్వేశ్వర ఆలయంలో భక్తులు రద్దీగా కనిపించారు. ఇల్లందకుంట అపరభద్రాద్రి రాములోరి ఆలయంలో భక్తులు దేవుని దర్శనానికి అదిక సంఖ్యలో పొటెత్తారు. ఆలయాలలో తీర్థ ప్రసాదాలలో శడ్రుచులతో కూడిన పచ్చడిని భక్తులకు అందజేసారు. సాయంత్రం ఆలయాలలో జరిగిన పంచాగ శ్రవణాలలో శేషం రామాచార్యులు, శేషం వంశీధర చార్యులు, కిశోరాచార్యులు, డింగరి హరికృష్ణమాచార్యులు, గుడవర్తి శ్రీనివాసశర్మలు, అశేశంగా తరలివచ్చిన భక్తులకు శ్రీ విశ్వవసునామ సంవత్సర పంచాగాన్ని భక్తులకు వినిపించారు. ఈ సంవత్సరం వర్షపాతం కొంత శాతం తగ్గినప్పటికి పంటలు ఘనంగా పండి, సుభిక్షంగా సుఖశాంతులతో దేశం, రాష్ట్రం వర్ధిల్లుతాయని బ్రాహ్మణులు వెల్లడించారు. ప్రజలు, పాలకుల మధ్య కొంత సమన్వయం లోపించి, అనర్థాలకు దారితీసే పరిస్థితులు ఎదురవుతాయని బ్రాహ్మణులు జోస్యం చెప్పారు. బంగారం, వెండి లోహాలు ధరలు అధిక పెరుగుతాయని, రోగపీడ, దోపిడి, దొంగతనాలు జరిగే అవకాశాలు ఉంటాయని, ప్రజలు సామరస్యంగా శ్రమను నమ్ముకుని, ఎంత కష్టపడితే అంత ఫలితం ఉంటుందని, పంచాగ శ్రవణంలో పురోహితులు వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, వెంకటేశ్వర ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తాలతో పాటు ఆయా ఆలయాల పాలకవర్గ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో హజరయ్యారు.

# కమలాపూర్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



ఉగాది పండుగ అంటే.. షడ్రుచుల పచ్చడి, పసందైన భక్షాలే మనందరికీ గుర్తుకొస్తాయి. గుమ్మానికి మామిడాకుల తోరణాలు కట్టి, ఇంట్లో పూజలు, పునస్కారాలు నిర్వహిస్తారు. కమలా పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు ఇళ్లల్లో పిండి వంటలు, షడ్రుచుల ఉగాది పచ్చళ్ళు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. మండలంలోని రైతులు ఉగాదిని పురస్కరించుకుని పశువులను పూజించి, పంట చేలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అరకలతో తొలి దుక్కులు దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా, మండలంలోని గూడూరు గ్రామంలో గౌడ సంఘం కుల పెద్దలు, సభ్యులు, తాటి వనంలో కల్లు మండవ వద్ద కమ్మురి కుల సభ్యులచే షడ్రుచుల ఉగాది పచ్చడి చేయించి సభ్యులందరూ కంకణాలు కట్టుకుని, కుల దైవం అయిన ఎల్లమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడాలని, పాడి పంటలతో అంతా సుభిక్షంగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా తల్లిని కోరుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడని సేవించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల అధ్యక్షులు కరుణాకర్, సభ్యులు సదయ్య, దేవేందర్, సాంబయ్య, రాజు, వేణు, బాలరాజు, కాశీనాథం, శంకర్, కుల సభ్యులు సదయ్య, చంద్రమౌళి, రాజు, శ్రీనివాస్, గణేష్, రమేష్, ప్రశాంత్, కిరణ్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**







రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొ న్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఆదివారం ఉగాది పర్వదినం పురస్కరించుకొని పండిత వేణుగోపాల కౌశిక చార్య ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు.ఈ సందర్భంగా రాబోయే సంవత్సరంలో రాశులు, నక్షత్రాలు బలాలు వివరించారుఅనంతరం మాజీ మంత్రి వర్యులు, మాజీ ఎమ్మెల్సీ తాటి పత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...విశ్వా వసు నామ ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పంచాంగ శ్రవణం రాబోయే సంవత్సరానికి ఆశీర్వచనం.గత సంవత్సరం కన్నా ఈ ఏడాది అన్ని రంగాల్లో మరింత మెరుగ్గా ఉంటుందని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, హిందూ బంధువు లందరికీ శుభం కలుగాలనీ కోరుకున్నారు.ప్రకృతి సహకరిస్తుందని, వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని, పంటలు సంవృద్ధిగా పండుతాయి.రాష్ట్రంలో 45 శాతం ప్రజలు వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమం కోసం మెరుగైన రీతిలో సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాల్లో రాష్ట్రాన్ని దేశములో ప్రథమ స్థానంలో నిలుపుతున్నారు. పేద వారికి పట్టెడన్నం అందించేందుకు దేశంలో మొదటి సారిగా బియ్యం వినియోగించేలా వుండెలా సన్నరకం బియ్యం ఒక్కరికి 6 కిలోలు అందిస్తుండటం శుభసూచకం.ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ప్రతి నిరుపేదకు అర్హత కార్డు.గతంలో అందరికి రేషన్ కార్డులు లేకపోవడం తో సంక్షేమ ఫలాలు అందుకోలేక పోయారు.అందరికీ సంక్షేమ ఫలాల అందించాలనే ధ్యేయం తో అర్హులందరికీ అందిస్తాం. నాలుగు దశాబ్దాల వివిధ హోదాల్లో ప్రజలకు సేవలు అందించాను.. బాధ్యత గల పౌరుడిగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేలా కృషి చేస్తాను అన్నారు

# ఆనాథ పిల్లల మధ్య ఉగాది వేడుకలు

**- బట్టలు, పండ్లు పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ప్రముఖ వ్యాపారి వర్ధినేని రవీందర్ రావు – లక్ష్మీ దంపతులు ఆదివారం ఉగాది వేడుకలను జమ్మికుంటలోని స్పందన అనాథ శరణాలయంలో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు లక్ష్మీ దంపతులు సుమారు 30 మంది అనాథ పిల్లలకు బట్టలు అందజేసి పండ్లు పంపిణీ చేశారు. తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా అనాథ పిల్లలకు మధ్య ఉగాది వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తల్లి, తండ్రి కుటుంబ సభ్యులను కోల్పోయి ఒంటరిగా జీవిస్తున్న చిన్నారులు వారిని మరచిపోయేందుకు మేమున్నామని భరోసా కనిపించేలా ఉగాది పచ్చడి చేసి వారితో పాటుగా స్వీటు తినిపించి పచ్చడి తాగించి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఒంటరి పిల్లలకు భరోసా కల్పించేందుకే తాము వారి మధ్య తెలుగు నూతన సంవత్సరాది వేడుకలు జరుపుకోవడం జరిగిందని రవీందర్ రావు లక్ష్మి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన అనాథ శరణాలయం నిర్వాహకులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరాజుల స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**చందుర్తి మార్చి 30 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ గోవిందరాజుల స్వామివారిని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గోవిందరాజుల స్వామి వారిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆది శ్రీనివాస్ సనుగుల గోవిందరాజుల స్వామిని ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారు, ప్రతి పండుగలకు ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది, ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, మ్యాకల గణేష్, ఎగోలపు శ్రీనివాస్, రామిని సాయి, నేతి కుంట జలపతి, నాగరాజు, బీరయ్య, బొల్లి పల్లి చిరంజీవి, మ్యాకల పర్శరాములు, దేవస్వామి, సురేందర్ రావు, వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గవర్నర్‌చే ప్రశంసలు అందుకున్న కళాకారిణి ఉజ్వల

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖనికి చెందిన నృత్య కళాకారిని గుమ్మడి ఉజ్వల రాష్ట్ర గవర్నర్‌చే ప్రశంసలు అందుకున్నారు. విశ్వా వసు నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో జరిగిన ఉత్సవాల్లో తన కలను ప్రదర్శించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ నృత్య కళాకారిని గుమ్మడి ఉజ్వలకు శాలువా కప్పి సత్కరించి, మెమోంటో అందజేసి, ప్రశంసించారు. భవిష్యత్తులో కూచిపూడిలో మరింత రాణించడమే కాకుండ భవిష్యత్‌లో సాంప్రదాయ నృత్య కళాకారులను తయారు చేసే బాధ్యత తీసుకున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.